https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సార్థ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 4 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ ఆదివారం, సెప్టెంబర్,27, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై ఆరోపణలు..
## 28న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు కాంగ్రెస్ పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్,26:**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు మొదటి నుంచే అనేక అనుమానాలకు తావిస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఎన్నికల కమిషనర్లు వ్యక్తం చేసిన అభ్యంతరాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తున్నాయని అన్నారు. ఈ అంశంపై ఎన్నికల సంఘం సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం సమీపంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై తలెత్తుతున్న అనుమానాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆయన పేర్కొ




న్నారు. ఎన్నికల సంఘంపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారుదేశవ్యాప్తంగా చేపడుతున్న నిరసనలు, ఉద్యమాలకు ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## ఉగ్రవాద దేశమే నన్ను ప్రశ్నిస్తోంది
### పాక్ జర్నలిస్ట్‌కు జై శంకర్ ఘాటు జవాబు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,26:**యూఎన్‌జీవో 81వ సమావేశాలలో భాగంగా న్యూయార్క్‌లో జరిగిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాకిస్తాన్ జర్నలిస్ట్‌కు దిమ్మదిరిగే సమాధానం ఇచ్చారు. ప్రెస్ బ్రీఫింగ్ ముగిసే సమయంలో ఒక పాక్ జర్నలిస్ట్ లేచి 'పాకిస్తాన్‌లో భారత్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని మీ దేశం ఎప్పుడు ఆపుతుంది' అని ప్రశ్నించారు. దీనికి ఆయన ఏమాత్రం తడబడకుండా, నవ్వుతూ, సూటిగా స్పందిస్తూ.. 'ఒక ఉగ్రవాద దేశమే నన్ను ఈ ప్రశ్న అడుగుతోంది. కమాన్' అని ఘాటు జవాబు ఇచ్చారు. జై శంకర్ సమాధానం తర్వాత అక్కడే ఉన్న యూఎన్‌లో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీష్ కల్పించుకొని.. 'మీకు రావాల్సిన సమాధానం అత్యంత స్పష్టంగా, గట్టిగా లభించింది' అని సదరు జర్నలిస్టుతో అన్నారు. అయితే ఈ ఘటన జరగడానికి ఒక రోజు ముందే, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఐక్యరాజ్యసమితి భవనంలోకి ప్రవేశిస్తున్న సమయంలో ఒక భారతీయ జర్నలిస్ట్ ఆయనను అడ్డుకుని 'ఉగ్రవాదులకు ఆశ్రయం



ఇవ్వడం మీరు ఎప్పుడు ఆపుతారు?' అని ప్రశ్నించారు. దీనిని ప్రతికారంగానే పాక్ జర్నలిస్ట్ జైశంకర్‌ను ఇరుకున పెట్టాలని చూశాడు, కానీ జై శంకర్ తనదైన శైలితో ఆయనకు కౌంటర్ ఇచ్చారు.

### రైతు బీమా రద్దు చేసి
## పశువుల బీమా?.. కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్,సెప్టెంబర్,26:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన 'రైతు బీమా' పథకం ప్రీమియం చెల్లింపులను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపణలు వస్తున్న వేళ ఇదే సమయంలో శనివారం కరీంనగర్ వేదికగా రాష్ట్రంలోని పాడి గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకల కోసం ప్రభుత్వం పశువుల బీమా పథకాన్ని ప్రారంభించడంపై కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఘాటుగా స్పందించారు. గత ఎనిమిదేళ్లుగా ఏదేని కారణంతో రైతు మరణిస్తే వారి కుటుంబాలకు ఆపద్బాంధవుగా నిలిచిన రైతు బీమాను పక్కనబెట్టడాన్ని కేటీఆర్ తప్పుపట్టారు. రైతు బీమా రద్దు.. పశువుల బీమా ముద్దు అంటూ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ పాలన ప్రజాపాలన కాదని, తుగ్లక్ పాలనను తలపిస్తోందని దుయ్యబట్టారు. ఈ మేరకు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బర్కత్ పల్లి గ్రామానికి చెందిన రైతు ఒర్సు రాంచందర్ గుండెపోటుతో మరణించగా రైతు బీమా పథకం డబ్బుల కోసం అతడి కుటుంబ సభ్యులు ప్రయత్నించగా ఆగస్టు 14 నుంచి ఈ పథకం నిలిచిపోయిందని ఏఈఓ చెప్పినట్లు ప్రచురితమైన న్యూస్ పేపర్ క్లిప్పింగ్ ను కేటీఆర్ షేర్ చేశారు.

## తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి
## ఐలమ్మ నిలువెత్తు రూపం: కేసీఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్,26:**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ... తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఆమె నిలువెత్తు రూపమని కొనియాడారు. నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించి, రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆమె ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. కేవలం భూస్వాములను వ్యతిరేకించడమే కాకుండా, అప్పట్లోనే చట్టాల పరిధిలో కోర్టుల ద్వారా న్యాయం పొంది ఆమె ప్రజాస్వామిక నిబద్ధతను చాటుకున్నారని కేసీఆర్ గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఎప్పుడూ ఆదర్శనీయమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆమె పోరాట స్ఫూర్తి అంతర్భాగంగా ఉ ందన్నారు. చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని కేసీఆర్



వెల్లడించారు. ఐలమ్మ ఆశయాల సాధనే ధ్యేయంగా తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో మహిళా, శిశు సంక్షేమంతో పాటు రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతికి ఎన్నో విప్లవాత్మక పథకాలను అమలు చేశామని తెలిపారు. కులవృత్తులకు పునరుజ్జీవం పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా తెలంగాణ ఆత్మగౌరవాన్ని మహోన్నతంగా నిలబెట్టామని, ఆనాడు తాము సాధించిన ప్రగతి నేడు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

### 'సర్'పై కేంద్ర ఎన్నికల
# సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,26:**సర్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. అంతర్గ విబేధాలు బయటపడిన తర్వాత తొలిసారి భేటీలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్, ఈసీలు సందు, జోషి హాజరయ్యారు. 'సర్'పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది. సర్'లో అభ్యంతరాలపై నవంబర్ 30 వరకు గడువు పొడిగించింది. నోటీసులు అందుకున్నవారు బీఎల్‌వోను కలవక్కర్లేదని.. బీఎల్‌వోలే ఓటర్లక ఇళ్లకు వస్తారని ఈసీ తెలిపింది. ఎస్ఐఆర్‌లో నోటీసు వచ్చిన వారికి బీఎల్‌వోలు ఇంటికి వచ్చి డాక్యుమెంట్లు తీసుకొని ఈసీఐనెట్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈఆర్వో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అసాధారణ పరిస్థితుల్లోనే ఆన్‌లైన్ హియరింగ్. కుటుంబ సభ్యుడు కూడా హాజరు కావచ్చు. రాత్రి షెల్టర్లు, కార్మికులు, పేదలు, నిరాశ్రయుల కోసం డీఈవోలు సహాయ కేంద్రాలు, స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి" అని సీఈసీ పేర్కొన్నారు. "ఎస్ఐఆర్ ఫామ్-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించింది. ఎస్ఐఆర్ కాకుండా ఇతర సమయాల్లో సాధారణ నియమాల ప్రకారం ఫామ్‌లు వాడాలి. ఈసీఐనెట్‌ను సీనియర్ డీఈసీ అధ్యక్షతన కమిటీ సమీక్షిస్తుంది. కొత్త ఐటీ మాడ్యూళ్లు కమిటీ ఆఫ్ ఆఫీసర్స్ ద్వారా ఆమోదం తీసుకోవాలి. ఢిల్లీ క్లెయిమ్స్, అబ్జెక్షన్లు 30 అక్టోబర్ 2026 వరకు, డిస్పోజల్ 30 నవంబర్ 2026 వరకు పొడిగింపు. ?మహారాష్ట్రలో క్లెయిమ్స్ 12




అక్టోబర్ 2026 వరకు, డిస్పోజల్ 10 నవంబర్ 2026 వరకు పొడిగిస్తున్నాం" అని సీఈసీ తెలిపారు. ఎస్ఐఆర్ 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పూర్తయింది.

ఓటర్లు, యువకులు కంటిన్యుయస్ అప్‌డేషన్ ద్వారా పేరు చేర్చుకోవచ్చు. ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాలని సీఈవోలకు ఈసీ ఆదేశించింది. కమిషన్ సమావేశాలకు ముందుగా అజెండా, తర్వాత మినిట్స్ జారీ చేయాలి. అధికారుల ఏపీఏఆర్‌లు ప్రతి సంవత్సరం డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలి. విదేశీ పర్యటనలకు కమిషన్ అనుమతి తప్పనిసరి" అని సీఈసీ స్పష్టం చేశారు.


## యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం
### . లేటెస్ట్ సర్వేలో వెల్లడి..!

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,26:**ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పొలిటికల్ హీట్ మొదలైంది. అధికార బీజేపీ, ప్రతిపక్ష సమాజ్‌వాదీ(ఎస్పీ)లు తమ ప్రచారాన్ని ప్రారంభించాయి. ఉత్తర్ ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న పార్టీనే దేశంలో అధికారం చేపడుతుందనే అభిప్రాయం ఉంది. దీంతో దేశవ్యాప్తంగా యూపీ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది.ఇదిలా ఉంటే, తాజాగా న్యూస్ లీడర్ లైవ్- మాట్రిజ్ న్యూస్ కమ్యూనికేషన్ నిర్వహించిన సర్వేలో యూపీలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని అంచనా వేసింది. మొత్తం 403 స్థానాలకు గానూ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 267 స్థానాలు గెలుచుకుంటుందని, సమాజ్‌వాదీంకాంగ్రెస్ పార్టీల కూటమి 132 స్థానాలకు పరిమితమ వుతుందని అంచనా వేసింది. బీఎస్పీ రెండు, ఇతరులు రెండు స్థానాల్లో గెలుస్తారని చెప్పింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని 4 రీజియన్లలో బీజేపీ క్లియర్ కట్ మెజారిటీ సాధిస్తుందని చెప్పింది. వెస్ట్రన్ యూపీలో 136 స్థానాలకు



గానూ బీజేపీ 93, ఎస్పీ 43 స్థానాలు గెలుచుకుంటాయని చెప్పింది. అవధ్ రీజియన్‌లోని 118 స్థానాలకు గానూ బీజేపీ 77, ఎస్పీ కూటమి 40, బీఎస్పీ 01, బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని 19 స్థానాలకు గానూ బీజేపీ 17, ఎస్పీ 2, పూర్వాంచల్‌లో 130 స్థానాలకు గానూ బీజేపీ 130, ఎస్పీ 47, బీఎస్పీ 01, ఇతరులు 02 స్థానాల్లో గెలుస్తుందని అంచనా వేసింది.


### నాగాలాండ్‌లో విషాదం..
## కల్తీ మద్యం సేవించి 19 మంది మృతి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,26:**నాగాలాండ్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద కల్తీ మద్యం సేవించిన తర్వాత 2 రోజుల వ్యవధిలో 19 మంది మృతి చెందారు. మృతుల్లో మొకోక్‌చుంగ్ జిల్లాకు చెందినవారు 8 మంది, తుయెన్సాంగ్ జిల్లావాసులు 11 మంది ఉ న్నారు. ఈ విషాద ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేసింది ఆ రాష్ట్ర ప్రభుత్వం. ఏఎస్పీ బుంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ఈ బృందం పనిచేయనుంది. అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు సరఫరా చేశారు? దాని వెనుక అసలు సూత్రధారులు ఎవరనే కోణంలో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నరు. ఫోరెన్సిక్ పరీక్షల నివేదిక అనంతరం మరణాలకు గల కారణాలపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ ఘటనతో పోలీసులు ఆ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు 19 మందిని అరెస్ట్ చేసి, సుమారు 3 వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత కల్తీ మద్యం సరఫరా మార్గాన్ని అరికట్టే దిశగా అధికారులు చర్యలు ముమ్మరం చేశారు.

## బాలాపూర్ రికార్డు బద్దలు.. దిల్‌సుఖ్‌నగర్
## గణేశుడి లడ్డూకు రూ.51 లక్షలు!

**హైదరాబాద్,సెప్టెంబర్,26:**భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనోత్సవాల వేళ లడ్డూ వేలం పాటలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఏడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం రికార్డును దిల్‌సుఖ్‌నగర్ లడ్డూ అధిగమించింది. అక్కడ నిర్వహించిన వేలంలో గణేశుడి ప్రధాన లడ్డూ ఏకంగా రూ.51 లక్షలకు అమ్ముడైంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని జై గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 2.5 కోట్ల మిర్రర్ గ్లాస్‌లతో ప్రత్యేకంగా అలంకరించిన గణేశుడి మండపంలో శనివారం లడ్డూ వేలం నిర్వహించారు. భక్తులు పోటాపోటీగా వేలంలో పాల్గొన్నారు. చివరకు స్థానిక భక్తుడు రాజేష్ రూ.51 లక్షలు వెచ్చించి ప్రధాన లడ్డూను సొంతం చేసుకున్నారు. దీంతో ఈ ఏడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలంలో నమోదైన రూ.39 లక్షల ధరను దిల్‌సుఖ్‌నగర్ లడ్డూ దాటింది. ఇదే మండపంలో మరో లడ్డూకు కూడా భారీ ధర పలికింది. మరో భక్తుడు రూ.25 లక్షలకు దక్కించుకున్నారు. గణేశుడి లడ్డూ ప్రసాదాన్ని ఇంటికి తీసుకెళితే శుభం కలుగుతుందని, వ్యాపారంలో అభివృద్ధి ఉ ంటుందని భక్తుల్లో విశ్వాసం ఉంది. ఈ నమ్మకంతోనే వేలంలో భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. లడ్డూ వేలం



ద్వారా వచ్చిన నిధులను సామాజిక, సేవా కార్యక్రమాలకు వినియోగిస్తా మని జై గణేశ్ యూత్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు.

# ఆ పాలకవర్గం పదవీకాలం ముగిసింది..! గడువు పొడిగింపా..లేక కొత్త పాలకవర్గం...!?



-నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వ్యవహారం... -2024 లో జీవో కాపీ రాకముందే పగ్గాలు చేపట్టిన పాలకవర్గం...!! -మరి ఇప్పుడు ఏ విధంగా ముందుకు వెళ్తుంది...!? -సర్వత్ర చర్చ...! -కొత్తవారికి అవకాశం ఇచ్చి నామినేటెడ్ పోస్ట్ ద్వారా సముచిత స్థానం కల్పించాలని పార్టీ శ్రేణుల వినతి... -ఈ నేపథ్యంలో అధినేత, ఎమ్మెల్యే ఏ వైపు...!? డీకే చాటింపు ప్రత్యేక కథనం...



(పడిగే అనంతరామ్- నారాయణపేట)

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీ కాలం తాజాగా ముగిసింది.!ఈ విషయం పాలకవర్గం,మార్కెటింగ్ అధికారులకు తప్ప మిగతా వారికి ఎవరికీ తెలియదు.గోప్యంగా కొనసాగుతున్న ఈ వ్యవహార నేపథ్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాత్రం ఇంకా తమ హోదాతోనే కొనసాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి..!? జీవో నెంబర్ 682,తేదీ 16-09 2024న నూతన పాలకవర్గం ఖరారై అదే రోజు ప్రమాణస్వీకారం చేసింది.జీవో కాపీ రాకముందే ఈ పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించింది.నాడు జీవో కాపీ లేకుండానే ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ తిరిగి మరోమారు పగ్గాలు చేపట్టేందుకు తమ వంతు ప్రయత్నాలు ప్రస్తుతం ముమ్మరంగా పరిచినట్లు సమాచారం.!

నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం 16 సెప్టెంబర్ 2024న ప్రమాణ స్వీకారం చేసింది.ఈ పాలకవర్గం పదవి కాలం సెప్టెంబర్15,2026 పూర్తయింది.ఈ పాలకవర్గం పదవీకాలం ముగిసి తాజాగా పది రోజులు గడిచింది.ఈ పదవి కోసం ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నేతలు, ముఖ్యంగా గతం నుంచి పార్టీకి,చిట్టెం కుటుంబానికి కట్టుబడిన వారితోపాటు కుంభం శివకుమార్ రెడ్డి అడుగుజాడల్లో నడిచిన వారు ఎందరో ఉన్నారు.ఈ విధమైన వారికి మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానం ఈసారి లభిస్తుందని పలువురు ఆశిస్తున్నారు.కొత్తవారికి అవకాశం ఇచ్చి నామినేటెడ్ పోస్ట్ ద్వారా సముచిత స్థానం కల్పించాలని పార్టీ శ్రేణులు విన్నవించుకుంటున్నారు. మరి అధినేత,ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారో అంతు చిక్కడం లేదు..!?





**'అనారోగ్య మంత్రం'మళ్లీ ఫలించేనా..!?**

ఇదిలా ఉండగా ప్రస్తుత చైర్మన్ విషయంలో మరో ఆసక్తికరమైన చర్చ కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.గతంలో మార్కెట్ చైర్మన్ గా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ 'యువ'నాయకుడికి కట్టబెట్టాలనే ఆలోచనతో చిట్టెం కుటుంబం అంత సిద్ధం చేసిన నేపథ్యంలో అధినేతను తాజా మాజీ చైర్మన్ అనారోగ్య కారణాలను ప్రస్తావిస్తూ కుటుంబ సభ్యులందరు హైదరాబాద్ లో అధినేత ఇంటి చుట్టూ చక్కర్లు కొట్టి జీవితంలో 'చివరి అవకాశం 'ఇవ్వాలని అధినేతతో పాటు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులపైవత్తిడి తెచ్చి చైర్మన్ పదవిని పొందినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఇప్పుడు కూడా అదే అంశాన్ని మరోమారు తెరమీదికి తెచ్చి మరో ఆరు నెలల పాటు పాలకవర్గాన్ని పొడిగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం సాగుతోంది.అయితే ఈ ప్రచారానికి అధికారిక ధృవీకరణ లేదు. అయినప్పటికీ'అనారోగ్య మంత్రం'మళ్లీ ఫలించి మరోసారి చైర్మన్‌గా కొనసాగుతారా..!? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**జీవో రాకముందే ప్రమాణ స్వీకారం**

ప్రస్తుత మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు సమయంలోనూ ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. 2024 సెప్టెంబర్ 16న ప్రభుత్వం నుంచి అధికారిక జీవో వెలువడకముందే అధినేత జన్మదిన వేడుకల వేదికపైనే మార్కెట్ కమిటీ పాలకవర్గం పేరుతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించి రికార్డు సృష్టించారు.అప్పట్లో ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై పలు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి.ఈ కథనాలను చూసిన నియోజకవర్గంలోని ప్రజలు, ఇతర పార్టీల నేతలు ముక్కున వేలు వేసుకున్నారు.ఇప్పుడు అదే పాలకవర్గం రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకుని గడువు ముగించుకోవడంతో.. మరోసారి మార్కెట్ కమిటీ అంశం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది.

**పాత కమిటీకే పొడిగింపా..!? కొత్తవారికి అవకాశమా..!?**

నామినేటెడ్ పదవుల్లో ఒకసారి అవకాశం పొందిన వారికి మళ్లీ రెన్యూవల్ ఇవ్వకుండా,పార్టీ కోసం పనిచేస్తున్న ఇతర నాయకులకు అవకాశం కల్పించాలనే ఆలోచనలో పార్టీ అధిష్ఠానం,ప్రభుత్వ పెద్దల స్థాయిలో ఉందనే ప్రచారం కూడా ఉంది.దీంతో ప్రస్తుత పాలకవర్గం కొనసాగుతుందా..!?లేదా అన్నది మరింత ఉత్కంఠగా మారింది..? ప్రస్తుత చైర్మన్‌కు మరో ఆరు నెలల పొడిగింపు దక్కుతుందా..!? లేక సీనియర్ నాయకుల ఆశలను పరిగణనలోకి తీసుకుని కొత్త కమిటీని ఏర్పాటు చేస్తారా..!? నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పగ్గాలు ఎవరి చేతుల్లోకి వెళ్తాయన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ప్రభుత్వం జారీ చేయబోయే తదుపరి ఉత్తర్వులతోనే దీనిపై స్పష్టత రానుంది.ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల తర్వాత జీవో కాఫీ వెల్లడి..!

నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుఅంత తొందర ఎందుకు వచ్చిందో గానీ..!జీవో ఆర్డర్ కాపీ రాకముందే ప్రమాణ స్వీకారం చేశారు..!ప్రమాణ స్వీకారం తర్వాత మూడు రోజులకు ఆర్డర్ కాఫీ మార్కెటింగ్ అధికారులకు చేరింది.ఈ విధంగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గం

రాష్ట్రంలోనే మొట్టమొదటిది నారాయణపేట అని చెప్పవచ్చు.రాష్ట్రంలో ఏ మార్కెట్ చైర్మన్ కు రాని ప్రోటోకాల్ స్థానిక ఎమ్మెల్యే స్థానంలో అన్ని తానై తిరిగారు.పదవి ముగిసిన ఎమ్మెల్యే స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు,సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం విశేషం.

నారాయణపేట మార్కెట్ కమిటీ పాలకవర్గం విషయంపై 'డీకే చాటింపు ప్రతినిధి'శనివారం ఫోన్‌ద్వారా మార్కెటింగ్ జిల్లాఅధికారి బాల మణెమ్మను సంప్రదించగాతెలియజేశారు. నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం ముగిసింది.అదే పాలకవర్గం రెన్యువల్ కానీ,లేక కొత్త పాలకవర్గం నియామకానికి ప్రభుత్వంనుంచి ఆదేశాలు జారీ కాలేదు.అలాగే పర్సన్ ఇంచార్జి నియమించాలని కూడా ఆదేశాలు రాలేదు. వచ్చేనెల జీతాల చెల్లింపు చేస్తారని ప్రశ్నించగా ఏమి చేయాలో తెలియడం లేదని ఆమె పేర్కొన్నారు.

# నారాయణపేటలో అక్రమ మద్యం పట్టివేత

## -ముగ్గురుపై కేసులు నమోదు...-పట్టుబడిన మద్యం విలువ రూ.42,158... -నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు...



నారాయణపేట,(డీకే చాటింపు): అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు టౌన్ ఎస్సై ఎ. వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పట్టణంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్,టౌన్ పోలీసులు దాడులు నిర్వహించి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు.బీసీ కాలనీలో కె.సతీష్ గౌడ్ నివాసి వద్ద నుంచి 35.43 లీటర్ల మద్యం, విలువ రూ. 20,230, స్వాధీనం చేసుకున్నారు. అలాగే టౌన్ లో నవీన్ గౌడ్, తండ్రి ఉల్లయ్య గౌడ్, అశోక్‌నగర్ కాలని నివాసి వద్ద నుంచి18.39 లీటర్ల మద్యం,విలువరూ. 16,050, సురేష్ గౌడ్,తండ్రి కిష్టయ్య గౌడ్,సుభాష్ రోడ్ కల్లల్‌వాడి, నుంచి 21.905 లీటర్ల మద్యం,విలువ రూ. 5,878/- స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మూడు దాడుల్లో 75.725 లీటర్ల మద్యం, సుమారు రూ. 42,158 విలువైన మద్యం స్వాధీనం చేసుకొని అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన వైస్ చైర్పర్సన్

## -రెనివట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...

నారాయణపేట,(డీకే చాటింపు): మద్దూర్ మండల పరిధిలోని రెనివట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకరూప దుస్తులను మద్దూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ భాగ్యశ్రీ శంకర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారుఆమె మాట్లాడుతూ విద్యార్థులు కోసం ప్రభుత్వం అన్నిరకాల సదుపాయాలు అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు ప్రభుత్వం ఏకరూప దుస్తులను అందజేసినట్లు పేర్కొన్నారు. నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందని,అలాగే ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్కులు,విద్యార్థుల కోసం షూస్ అందిస్తుందని తెలిపారు.కావున విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు విధిగా హాజరై మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుర కౌన్సిలర్లు మహమూద్, కృష్ణవేణి శ్రీనివాస్,ఢిల్లీకర్ జనార్దన్,శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,అశోక్ గౌడ్,



శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్,ఉపాధ్యాయులు వీరయ్య,బాలరాజు, బ్రహ్మయ్య,సాయి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 30 లోపు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులు పూర్తి చేయాలి-కలెక్టర్ భవేష్ మిశ్రా




నిజామాబాద్ (ప్రతినిధి సెప్టెంబర్ 26 (డీకే చాటింపు):నిజామాబాద్, సెప్టెంబర్ 26 : రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపులను ఈ నెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. నిజామాబాద్ నగరం సహా ఆర్మూర్, బోధన్, రుద్రూర్, మోర్తాడ్, బాల్కొండలలో అర్హులైన లబ్దిబారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సంబంధిత అధికారులతో కలెక్టర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ పంపిణీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన చోట లబ్దిదారులకు కేటాయింపులు జరుపుతున్నామని, ఇదే తరహాలో మిగతా చోట్ల కూడా ఈ నెలాఖరు లోగా కేటాయింపులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్దిదారుల జాబితాను సమగ్ర పరిశీలన జరపాలని, ఆ జాబితా ఆధారంగా డ్రా పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలన్నారు. జాబితాలో అనర్హులు ఉంటే వారి పేర్లను తొలగిస్తూ, అనర్హతకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు తదితర కేటగిరీల వారీగా నిర్దేశించిన రిజర్వేషన్ల మేరకు రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలు, అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులు జరపాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెలాఖరు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, హౌసింగ్ ఇంచార్జి పీ.డీ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, హౌసింగ్ ఏ.ఈ నివర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగఇనుగుర్తి మునిందర్



కరీంనగర్, సెప్టెంబర్ 26 (డీకే చాటింపు) ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథ చారి ఆదేశాల మేరకు బొందుకూరి శ్రీనివాస్ చారి ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు కరీంనగర్ జిల్లా గోపాలరావు పేటకు చెందిన ఇనుగుర్తి మునిందర్ ని, ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది తాను మాట్లాడుతూ నాకు ఈ ప్రధాన కార్యదర్శి నియమించిన అవకాశం కల్పించిన బొందుకూరి శ్రీనివాస్ చారి కి హృదయపూర్వక ధన్యవాదములు. సంఘము ఐక్యతకు, బలోపేతానికి కృషి చేస్తానని నియమ నిబంధనలు పాటిస్తానని నాకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాచారి కి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బ్రహ్మయ్య కి రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షులు పట్నాల సావిత్రి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మంచిర్యాల్ శ్రీ బ్రహ్మన్న చారి గారికి సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిరి గాద అశోక్ చారికి, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గారికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ కి కృతజ్ఞతలు జై విశ్వకర్మ జై గాయత్రి మాత జై విశ్వకర్మ

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (డీకే చాటింపు): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అదనపు కలెక్టర్ భుజంగరావు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్సీ, అదనపు కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ జయంతి సభ జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసి స్ఫూర్తిని నింపారని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ



మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి. శాఖ అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం, సెప్టెంబర్,27, 2026

# స్వశక్తితో శత్రుదేశాలకు చెక్

ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వశక్తి పెంచుకోవడంపై భారత్ దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సైన్యానికి అవసరమైన అత్యాధునిక ఆయుధాలను తయారు చేస్తోంది. ఇటీవల కేంద్రం బడ్జెట్‌ను కూడా లక్ష కోట్లు అదనంగా కేటాయించింది. మరోవైపు అత్యవసర పరిస్థితిలో విమానాలు ఎక్కడైనా దిగేందుకు వీలుగా జాతీయ రహదారులను నిర్మిస్తోంది. నరేంద్రమోదీ స్టైలే వేరు.. ఎవడికి ఎక్కడ చెక్ పెట్టాలో.. ఎవరిని ఎలా అణచివేయాలో ఆయనకు తెలిసినంత ఎవరికీ తెలియదు. దేశం కోసం ఆయన ఏమైనా చేస్తారు. దేశం ఫస్ట్ నినాదాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తారు. తనను ద్వేషించినా, ధూషించినా పట్టించుకోరు. సంపాదించాలనే యావ లేని వ్యక్తి. గతంలో చైనాకు లొంగిపోయాడని కాంగ్రెస్ మోదీపై ఆరోపణలు చేసింది. ఇక అంబానీ అదానీకి దోచి పెడుతున్నాడని ఆరోపిస్తోంది. గతంలో రఫేల్ కొనుగోలుపైనా రాద్ధాంతం చేసింది కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అంటే 2014కు ముందు ఈశాన్యరాష్ట్రం ఉగ్రవాదం, వేర్పాటువాదం, సదుపాయాల లేమి. అభివృద్ధి రాహిత్యం వంటి సమస్యలు ఉండేవి. ఇక వేర్పాటు వాదం బలంగా ఉండేది. బోడోలాండ్, మణిపూర్‌లో ఉగ్రవాద సంస్థలు పనిచేయడం జరిగేది. మోదీ వచ్చాక ఆయన దేశ సరిహద్దును ఒక వంతెనగా మార్చారు. ఆగ్నేయాసియా దేశాలకు రాకపోకలు సాగించడానికి, సంబంధాలు మెరుగుపరచడం, ఇచ్చిపుచ్చుకోవడానికి ఈశాన్య భారత్‌ను బ్రిడ్జిగా చూశారు. ఇదే సమయంలో ఈశాన్య రాష్ట్రాల్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, రైలు మార్గాలు నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న వేర్పాటు వాదం తొలిపోయేలా చేశారు. ఇక మన దేశంలో మనపైనే బాంబులు కురిపించిన ప్రాంతం..సియాచెన్? కశ్మీర్‌కు 2 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న ద్వీపం. గతంలో దీనిపై చైనా ఆధిపత్యం చెలాయించింది. బెదిరిస్తూ.. వాడుకుంది. మోజాంబిక్ ఛానల్‌కు కీలకమైన సియాచెల్స్‌లో ఇప్పుడు మోదీ చక్రం తిప్పబోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సియాచెన్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రకటించారు. అక్కడ నావీ బేస్ ఏర్పాటు చేయబోతున్నారు.భారత్ ఆర్థికసాయంతో గృహ నిర్మాణం, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. మోజాంబిక్ ఛానెల్ వైపు చైనా షిప్పింగ్ రాకపోకలను గమనించేలా భారత నేవీ బేస్ ఏర్పాటు అవుతుంది. గతంలో చైనా బెదిరింపులు విఫలమైన నేపథ్యంలో ఈ అడుగు వ్యూహాత్మకం.చైనా భారత చుట్టూ నౌకల మోహర్ వేస్తుంటే, సియాచెన్ బేస్ దాని ఆధిపత్యాన్ని ఎదుర్కొంటుంది. ఇది హిందూ మహాసముద్రంలో భారత పట్రిక స్థిరపడుతుందన్న సంకేతం. మోదీ దీర్ఘకాలిక దృష్టితో ఆర్థిక సహాయం ద్వారా మిత్రత్వాలు పెంచుకుంటూ, రక్షణ ప్రాంగణాన్ని బలోపేతం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇండో?పసిఫిక్ ప్రాంతంలో భారత ఆధిపత్యం పెరుగుతుందిమూడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన రహదారులపై విమానాల ల్యాండింగ్ విజయవంతంగా నిర్వహించింది. తాజాగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అస్సాం మొరాన్‌లో ఎన్‌హెచ్ ?127పై యుద్ధ విమానాల ల్యాండింగ్ ట్రయల్స్ విజయవంతం చేసింది. ఈశాన్య భారతదేశంలో మొదటి ఈఎల్ఎఫ్‌గా, సుఖోయ్, రాఫెల్ వంటి యుద్ధ విమానాలు ఇక్కడ నిలిచే సామర్థ్యం ప్రదర్శించాయి. ఇది దేశ రక్షణ వ్యవస్థకు కీలకం.యుద్ధ సమయంలో ఎయిర్‌స్ట్రిప్‌లు దెబ్బతిన్నప్పుడు హైవేలను రన్‌వేలుగా దిగడానికి వీలుగా నిర్మించారు. అస్సాం 4.2 కి.మీ. భాగం 4?లేన్ రూపంలో నిర్మించారు. ప్రభుత్వ భవనాలు, సైనిక కార్యకలాపాలకు ఉ పయోగపడుతుంది. ప్రధాని మోదీ నేరుగా హైవేపై ల్యాండ్ చేసి ప్రారంభించనున్నారు.ఈశాన్య రాజకీయ, వ్యూహాత్మక కేంద్రం. చైనా, మయన్మార్ సరిహద్దుల సమీపంలో ఈ ఈఎల్ఎఫ్ యుద్ధ సామర్థ్యాన్ని పెంచుతుంది.


## విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన

డీకే సారధ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక

డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837


# యాదగిరికి తెలుగు వర్సిటీ ప్రతిభ పురస్కారం

తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొని అప్పటి ప్రభుత్వ పాశవిక చర్యకు దాదాపు 400 మంది అమరులైనారు .అలాంటి ఉద్యమంలో ప్రముఖ సాహితీవేత్త, చిత్రకారుడు, పరిశోధకులు అభ్యుదయవాది గుండోజు యాదగిరి గారు పాల్గొన్నారు. వీరికి కాల్పుల ప్రమాదం తృటిలో తప్పిపోయింది. వీరు బాలకిష్టమ్మ లక్ష్మయ్య దంపతులకు ఎల్లమ్మ రంగాపురంలో21 ఆగష్టు 1945 జన్మించారు. విద్యభ్యాసం ప్రాథమిక , ఉన్నత విద్య రంగాపురంలో పూర్తి చేశారు. హెచ్ఎస్‌సి వరకు కల్వకుర్తిలో చదివారు. తర్వాత పాలెం ఓరియంటల్ కళాశాలలో డిప్లమా, బిఓఎల్ చేశారు. ఎంఓఎల్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు .



ఉద్యమ ప్రస్థానం

1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమం ఉవ్వెత్తున లేచి విస్తరిస్తున్న సమయంలో చైతన్యవంతులైన యాదగిరి గారు ఉద్యమంలో తలమునకలుగా పాల్గొన్నారు. అంతేకాక తెలంగాణకు అనుకూలంగా పద్యాలు పాటలు,కవితలు రాశారు. ఉద్యమంలో పాల్గొన్నవారిపై 1969 లో ప్రభుత్వం కాల్పులు జరిపింది. ఆ ప్రమాదం తృటిలో తప్పిపోయింది.


ఉద్యోగం

నవంబర్ 1969 లో తెలుగు పండితునిగా ఉద్యోగంలో చేరారు. తర్వాత అర్హతలను బట్టి సీనియర్ తెలుగు పండిత్ గా, తెలుగు జూనియర్ లెక్చరర్ గా పదోన్నతి పొందారు. ఉత్తమమైన బోధనతో విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. గుండోజు గారు ఆగస్టు 2003 లో ఉద్యోగ విరమణ చేశారు.

సాహిత్య ప్రస్థానం

తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొని పాలకులకు వ్యతిరేకంగా గళం విప్పారు. కలం కదిలించారు. యాదగిరి గారు రుక్నుద్దీన్ తో కలిసి విప్లవఢంకా అనే పేరుతో పుస్తకాన్ని వెలువరించారు. ఇది తెలంగాణ తొలి ఉద్యమ గ్రంథంగా గుర్తింపు పొందింది. 1969 లోనే శిల్పి అనే ఖండ కావ్యాన్ని ప్రచురించారు. యాదగిరి ఇప్పటివరకు 13 పుస్తకాలను వెలువరించారు. 1.జై తెలంగాణ విప్లవ ఢంకా యాదగిరి ,రుక్నుద్దీన్ 1969. 2.శిల్పి ఖండకావ్యం 1969. 3.ఎల్లమ్మ రంగాపురం గ్రామ చరిత్ర 2011 . 4.తెలంగాణ తొలి తరం చిత్రకారుడు మార్చాల రామాచార్యులు ,తెలుగు అకాడమీ ప్రచురణ 2014. 5.అజ్ఞాత విప్లవ యోధుడు అమరుడు కొండన్న 2015. 6.తెలంగాణ వీరనారీమణులు సమ్మక్క సారలమ్మ బతుకమ్మ పాట 2016. 7.డాక్టర్ ముకురాల రామారెడ్డి తెలుగు అకాడమీ ప్రచురణ 2014 . 8.అమరాబాదు నారాయణ స్వీయ చరిత్ర డైరీ 2016. 9.తెలంగాణ సోయి ఒకటవ భాగం 2021. 10.ఫేస్బుక్ శతకం 2021. 11.తెలంగాణ చిత్ర శిల్ప కళాకారులు (110 కళాకారులు) 2021. 12.అలసట ఎరగని ఉద్యమాల బాట సారి అంపయ్యతో నా అనుబంధం 2022. 13.తెలంగాణ సోయి రెండవ భాగం 2023. యాదగిరి సృజనాత్మక రచనలే కాక సంపాదకత్వం వహించిన పుస్తకాలు కూడా ఉన్నాయి. 1.తెలంగాణ తొలి రామాయణం బతుకమ్మ పాట 2015. 2.డాక్టర్ ముకురాల రామారెడ్డి సాహిత్య సమీక్ష 2016. 3.నార్ల కంటి బుచ్చయ్య కవితలు. 4.మరుడు కామేశ్వర సాయిప్రసాద్

1967లో నేను పెన్సిల్ తో చిత్రించిన విశ్వనాథ సత్యనారాయణ!



చిత్రకళా రంగం

గుండోజు గారు విద్యార్థి దశనుంచే వివిధ రకాల బొమ్మలు వేయడం అభ్యాసం చేశారు.

వీరు ముఖ్యంగా పెన్సిల్ ఆర్ట్ సిద్ధహస్తులు. విశ్వనాథ సత్యనారాయణ, పుట్టపర్తి నారాయణ చార్యులు...సాహితీవేత్తల చిత్రాలను చాలా సహజంగా అందంగా చిత్రించారు.

అవార్డులు

తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం 2015, తెలంగాణ పోరాట యోధుడు కేశవ రావు జాదవ్ పురస్కారం లాంటి ఎన్నో పురస్కారాలు పొందారు. విశ్రాంత జీవితంలో విశ్రాంతి తీసుకోకుండా అవిశ్రాంతంగా చేస్తున్న సాహిత్య,చిత్ర కళాకృషిని గుర్తించి,యాదగిరి గారికి తెలుగు యూనివర్సిటీ ప్రతిభాపురస్కారాన్ని ( చిత్రకళా రంగం, 2025 ) ప్రకటించింది. వీరు ఎంతో మంది కవులు,కళాకారు లను తమ రచనల (రాత– గీత)ద్వారా ప్రపంచానికి పరిచయం చేశారు .

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి





క్యాతన్ పల్లి(డీకే చాటింపు):రామకృష్ణాపూర్ పట్టణంలోని బీజోన్ రజక సంఘం కార్యాలయం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం పట్టణ అధ్యక్షులు నడిగొట తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రజక సంఘం ప్రతినిధులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పోరాట పటిమ, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సంధ్యారాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథరెడ్డి, బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రాజా రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పలువురు కౌన్సిలర్లు, రజక సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం
## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల్ (డీకే చాటింపు):ః భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఆత్మగౌరవం కోసం నాటి దొరల రాచరిక పాలనను వ్యతిరేకిస్తూ ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ధైర్యసాహసాలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా




ఉందని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి త్యాగాలు, ఆశయాలు, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణానికి
# 5,79,150 రూపాయలు జరిమానా..

బెల్లంపల్లి (డీకే చాటింపు )బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనధికారికంగా చేపట్టిన రెండో అంతస్తు నిర్మాణంపై రూ.5,79,150 జరిమానా విధించారు మున్సిపల్ అధికారులు.తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్--2019లోని సెక్షన్ 180(1) ప్రకారం, అనుమతికి మించి నిర్మాణం చేపట్టినట్లు గుర్తించిన సందర్భంలో సంబంధిత నిర్మాణ యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగిందని మున్సిపల్ కమిషనర్ రమేష్ తెలిపారు . ఈ మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం జారీ చేసిన నోటీసు ప్రకారం పట్టణంలోని 8-1-169, కాంట్రాక్టర్ బస్తీకి చెందిన థొంగల భాగ్యలక్ష్మి తన ప్రాంగణంలో అనుమతించిన నిర్మాణ విస్తీర్ణానికి అదనంగా 97.82 చదరపు మీటర్ల (1,053 చదరపు అడుగుల) రెండో అంతస్తు నిర్మాణాన్ని చేపట్టినట్లు గుర్తించబడిందని,సదరు అనధికార నిర్మాణానికి సంబంధించి నిర్మాణ విలువను రూ.23,16,600గా లెక్కించి, దానిపై 25 శాతం పెనాల్టీగా రూ.5,79,150 జరిమానా విధించడం జరిగింది. అనధికార నిర్మాణాన్ని తొలగించడం/కూల్చివేయడం మరియు అందుకు అయ్యే ఖర్చులను సంబంధిత వ్యక్తి నుంచి చట్ట ప్రకారం రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు.పట్టణ ప్రజలు జీవో 76 ప్రకారంగా పట్టాలు పొందిన కూడా మీరు బెల్లంపల్లి మున్సిపాలిటీ నుంచి ముందస్తు అనుమతి పొందిన అనంతరం మాత్రమే ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని



సూచించడం జరుగుతుంది పట్టణ ప్రజలందరూ అనధికార నిర్మాణాలను చేపట్టకుండా, మున్సిపాలిటీ నిబంధనలను పాటిస్తూ పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించగలరని కమిషనర్ కోరారు

# నిరంతర అన్నదానం





(డీకే చాటింపు, హైదరాబాద్):47వ సామూహిక గణేష్ నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉస్మాన్‌గంజ్ వద్ద సమితి అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి భద్రేశ్వర్, కోశాధికారి సి.ఎ. అనిల్ నాయర్ నేతృత్వంలో శోభాయాత్రలో తరలివచ్చిన వేలాది మంది భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదం, తాగునీటిని పంపిణీ చేశారు.అంతకుముందు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్వాగత వేదిక వద్ద అయ్యప్ప స్వామికి శాస్త్రోక్తంగా మహాపడిపూజ నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన ఈ అన్నదాన, అల్పాహార వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు విజయభాస్కర్, నార్ల జగదీష్ గుప్తా, నరేష్ పటేల్, మధు, కళ్యాణ్, వై. సంతోష్, కె. హరికృష్ణ, వై. అశోక్, కె. రాజు, శ్రీహరి, సంతోష్, అంజన్, కాలే అమర్నాథ్ తదితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు.

# రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి...

బెల్లంపల్లి (డీకే చాటింపు )చంద్రవెల్లి గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం చేపట్టిన వ్యవసాయ అధికారులు రైతులందరూ కచ్చితంగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా చంద్రవెల్లి సర్పంచ్ చిలుముల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను పొందాలంటే పట్టా పాస్ బుక్ కలిగివున్న ప్రతి రైతు కూడా విధిగా రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేనిచో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పలు పథకాలకు దూరమవుతారని ఈ సీజన్ నుంచి వరి పంటను ప్రభుత్వానికి అమ్మాలి అన్న ప్రతి పంటను సీసీఐకి అమ్మాలి అన్న రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు. అర్మర్ రిజిస్ట్రేషన్ లేని వారికి పత్తి మరియు వరి కొనుగోలు ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు.అన్ని మీ సేవా కేంద్రాలలో ఫార్మర్ రేజిస్ట్రీ చేస్తారని తెలిపారు.వాలంటీర్ల ద్వారా అన్ని గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని రైతులు వారు వేసిన పంట వివరాలను పంట రకాలతో పాటు కచ్చితంగా తెలియజేసి నమోదు చేయించుకోవాలని లేనిచో పంట విక్రయంలో సమస్యలు తలెత్తి ఇబ్బంది పడతారని తెలిపారు. ఎఫ్. ఎఫ్. ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ కొరకై కూడా ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తప్పనిసరి అని తెలిపారు కావున రైతులందరూ త్వరగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకొని వాలంటీర్ల ద్వారా పంట నమోదు కూడా చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ తిరుపతి ఉపసర్పంచ్ రాజకుమార్,కృషి సఖి భాగ్య, అరుణ మరియు రైతులు పాల్గొన్నారు.



# హమ్మయ్య.. ఆ ఉగాండా మహిళకు ఎబోలా నెగెటివ్..!




ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలా పై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉగాండా నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ మహిళలో ఈ వైరస్ లక్షణాలు కనిపించడంతో.. వెంటనే అప్రమత్తమైన వైద్య విభాగం ఆమెకు పరీక్షలు నిర్వహించింది. తాజాగా ఆమెకు నెగెటివ్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావు ధ్రువీకరించారు. "ఎబోలా కట్టడికి ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దు. ప్రభుత్వం, వైద్య విభాగం జారీ చేసే సమాచారంపై మాత్రమే ఆధారపడాలి" అని సూచించారు. ఈ నెల 23న ఉగాండా దేశానికి చెందిన మహిళ ఒకరు కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తుండటంతో.. ఈ మహిళలో ఎబోలాకు సంబంధించి స్వల్ప లక్షణాలు బయటపడ్డాయి. దాంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ఎ)కి పంపించగా.. తాజాగా ఫలితాల్లో నెగెటివ్ అని తేలింది.

దేశంలో మండుతున్న ఎండలు.. ప్రజలకు జాగ్రత్తలు చెప్పిన ప్రధాని బుండిబుగ్యో ఎబోలాకు రష్యా వ్యాక్సిన్..! ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలా~ు వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో వెల్లడించారు. దక్షిణాఫ్రికాలోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు 'ఎక్స్'లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు ఎబోలా కొత్త స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది. ఈ మహిళలో ఎబోలాకు సంబంధించి స్వల్ప లక్షణాలు బయటపడ్డాయి. దాంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ఎ)కి పంపించగా.. తాజాగా ఫలితాల్లో నెగెటివ్ అని తేలింది.

# పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్..!




కాకినాడ: పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్ధానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మి నిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూ పించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..

ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూడీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి.

## పొంచి ఉన్న కరువు పరిస్థితులు..?

గత ఏడాది రికార్డు స్థాయిలో వర్షాలు కురిసాయి. పంటలు సమృద్ధిగా పండాయి. కానీ ఈ ఏడాది అలా పరిస్థితి ఉండదని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రధానంగా పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా మారుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా.. 2026 లో అత్యంత బలమైన ఎల్ నినో పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురిసే అవకాశం కనిపించడం లేదని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వర్షాకాలం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది రైతులకు అత్యంత కష్టతరంగా మారబోతోందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే ముందుగానే ఈ హెచ్చరికలు వచ్చాయి. కానీ ఎల్ నినో ప్రభావం ఈ స్థాయిలో ఉండబోతుంది అని తెలుస్తుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.కొన్ని ప్రాథమిక విశ్లేషణల ప్రకారం ఈ ఏడాది ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అర్థమవుతోంది. ఈ శతాబ్దంలోనే అత్యంత తీవ్రమైన ఉష్ణ మండల వాతావరణం నమోదయ్యే ప్రమాదం ఉంది. రుతుపవనాల గమనాన్ని అస్తవ్యస్తం చేసి.. వర్షాలు పడకుండా చేస్తోందని తెలుస్తోంది. వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రభావం ఉన్న ప్రతిసారి మన దేశంలో వర్షపాతం గణనీయంగా తగ్గుముఖం పట్టింది. అటువంటిది ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఉంటుందని తెలియడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది. సుదీర్ఘమైన కరువు కాటకాలకు దారి తీయవచ్చు అని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే నైరుతి రుతుపవనాలను ఎల్ నినో నాశనం చేస్తుందని చెబుతున్నారు. వర్షాలు సరిగ్గా పడక తీవ్ర దుర్భిక్షం ఏర్పడుతుందని.. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గి.. భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని.. రైతాంగం తీవ్ర పెట్టుబడి నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరికలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.మెరికా, ఇరాన్ దేశాల మధ్య నిన్నటిదాకా భీకరమైన యుద్ధం జరిగింది. కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా ఆ యుద్ధం తాత్కాలికంగా వాయిదా పడింది. యుద్ధం వల్ల జరిగే దాడులు విపరీతమైన కాలుష్యానికి కారణమవుతుంటాయి. కాలుష్యం వల్ల వాతావరణంలో అనేక రకాలుగా మార్పులు చోటుచేసుకుంటాయి. వాటి వల్ల కరువు కాటకాలు ఏర్పడుతుంటాయి. రెండవ ప్రపంచ యుద్ధాన్ని తీసుకుంటే.. నాడు అమెరికా వేసిన న్యూక్లియర్ బాంబు వల్ల జపాన్ తీవ్రంగా నష్టపోయింది. ఆ బాంబు వేసిన ప్రాంతంలో ఇప్పటికీ పచ్చ గడ్డి కూడా మొలవడం లేదు. దీనిని బట్టి యుద్ధం లాంటి వైపరీత్యాలు చోటు చేసుకున్నప్పుడు ప్రకృతి ఎంత ప్రభావితమవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇక యుద్ధం తాత్కాలికంగా ముగిసింది అనుకుంటే.. మరో ఉపద్రవం ప్రపంచాన్ని ఇబ్బంది పెడుతోంది. ఈసారి ప్రపంచాన్ని ఆ విధంగా కలవరపెడుతున్న అంశం యుద్ధం కాదు.. మరొకటి కాదు.. అది కరువు.

## ఏపీలో ఫ్రీహోల్డ్ భూములపై కీలక నిర్ణయం..!


రాజమండ్రి, : ఏపీలో ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించింది. ఈ మేరకు నేడే, రేపో ఉత్తర్వులు కూడా వచ్చే అవకాశం ఉ:ది. మిగిలిన భూములకు సంబంధించి త్వరలోనే సమావేశమై చర్చించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. త్వరలోనే ఈ ఫ్రీహోల్డ్ భూముల అంశంపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. భూముల సమస్యలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అమరావతిలోన సచివాలయంలో సమావేశమైంది.. ప్రధానంగా ఫ్రీహోల్డ్ భూములు, 22ఏ, ఈనాం భూముల సమస్యపై చర్చించింది. ఫ్రీహోల్డ్ భూముల అంశంపై సబ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13.59 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయగా.. వీటిలో 7.85 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించాలనే నిర్ణయానికి వచ్చారు. మిగిలిన 5.74 లక్షల ఎకరాలపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో.. లక్షలమంది రైతులకు ఊరట దక్కింది. ఈ భూముల రిజిస్ట్రేషన్లకు నిబంధనలకు అనుగుణంగా అనుమతించాలని నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదల చేసే అవకాశం ఉందంటున్నారు. 2023లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు ఇచ్చింది.. పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూముల్ని 20 ఏళ్లు దాటిన తర్వాత విక్రయించొచ్చని ఫ్రీహోల్డ్ ఆదేశాలు ఇచ్చింది. అయితే గత ప్రబుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని.. కొంతమంది తక్కువ ధరకు పేదల నుంచి భూముల్ని కొనుగోలు చేసి.. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత ఫ్రీహోల్డ్‌గా మార్చుకునే ఆరోపణలు వచ్చాయి.నిబం ధనలకు విరుద్ధంగా లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్‌గా మార్చినట్లు ప్రభుత్వానికి నివేదికలు చేరాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ భూముల అంశంపై విచారణ చేయించి.. భారీగా భూముల్ని ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది

# భూమా మౌనికకు దారేది?



కర్నూలు, : భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదని ఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులు కావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసిన అఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరఫున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలా ఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలో పోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డి కూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడా ఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలు ఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజారాజ్యంలో భూమా దంపతులు పనిచేసిన కారణంగా జనసేనలో ఏమైనా అవకాశం సంపాదించి అక్కడ నుంచి పోటీ చేస్తారా అన్నది కూడా మరొక చర్చగా ఉంది. ఏది ఏమైనా భూమా మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం మాత్రం కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్తగా సంచలన కలిగించే అవకాశం ఉంది. అక్క చెల్లెలు ఇద్దరూ సర్దుబాటు రాజకీయంగా ముందుకు సాగుతారా లేక ఎదురు బొదురు నిలిచి పోటీ చేస్తారా, అది కూడా వేరు వేరు పార్టీ నుంచి రాజకీయంగా ముందుకు వస్తారా అన్నది సైతం చూడాల్సి ఉంది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ...!



### శ్రీ 6.3 శాతానికే పరిమితమంటున్న ఏడీబీ

న్యూఢిల్లీ : అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది.

# చైనాపై 50% అదనపు సుంకాలు విధిస్తా: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి చైనాపై బెదిరింపులకు దిగారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తే చైనాపై 50% వరకు అదనపు సుంకాలు విధిస్తామని ఆయన ప్రకటించారు. ఈ చర్య ద్వారా ఇరాన్ ఆర్థిక వనరులను అడ్డుకోవడం, చైనా వాణిజ్య ఆధిపత్యాన్ని నిరోధించడం అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ చైనా ఇరాన్ నుంచి చమురును ప్రధానంగా కొనుగోలు చేస్తోంది. ఇది ఇరాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి సహాయపడుతున్నందున ఈ హెచ్చరిక జారీ చేయబడింది.

చైనా నుంచి వచ్చే ఉత్పత్తులపై అదనపు పన్నులు విధిస్తానని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగితే, ఈ చర్యలను మరింత కఠినతరం చేస్తామని, 50% పన్ను విధిస్తామని ట్రంప్ అన్నారు. ఇరాన్‌తో చైనా చమురు వాణిజ్యాన్ని నిలిపివేసి, దానికి బదులుగా వెనిజులా నుంచి తక్కువ ధరకు ఇంధనాన్ని అందిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు.

ఇరాన్ ఆయుధాలను నిల్వ చేసుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. అమెరికాఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని చైనా రాయబార కార్యాలయం ఒక అధికారిక ప్రకటనలో స్పందించింది. తాము యుద్ధంలో ఏ పక్షానికీ ఆయుధాలు అందించడం లేదని కూడా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక శక్తుల మధ్య జరుగుతున్న ఈ పోరాటం ప్రపంచ మార్కెట్‌పై తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది. సరఫరా గొలుసును ప్రభావితం చేయడంతో పాటు, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తుల ధరల పెరుగుదలకు కూడా దారితీయవచ్చు. ఇరాన్‌ను ఆర్థికంగా ఏకాకిని చేయాలన్న అమెరికా ప్రయత్నాలకు చైనా సహకారం ఒక అడ్డంకిగా ఉంది.





# బత్తాయి పండ్లను లైట్ తీసుకోకండి..

## ఇవి మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు..

బత్తాయి పండ్లు.. చూసేందుకు అచ్చం నారింజ పండ్లలాగే ఉంటాయి. కానీ నారింజ పండ్లంత తియ్యగా ఉండవు. మరీ పుల్లగా కూడా ఉండవు. కానీ ఇవి రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను కలిగి ఉంటాయి. చాలా మంది రహదారుల పక్కన ఉండే జ్యూస్ సెంటర్లలో బత్తాయి రసం తాగేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ పండ్లు కాస్త తీపి, పులుపు రుచి కలిగి ఉంటాయి. చూసేందుకు పెద్ద నిమ్మ పండు సైజులో ఉంటాయి. బత్తాయి పండ్లనే స్వీట్ లైమ్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్ల గుజ్జు లేత పసుపు రంగులో ఉంటుంది. బత్తాయి పండ్లను చాలా మంది నేరుగా తింటారు. కానీ ఈ పండ్లను జ్యూస్‌గా తాగితేనే చాలా బాగుంటుంది. బత్తాయి పండ్ల రసాన్ని చాలా మంది ఇష్టంగా తాగుతారు. బత్తాయి పండ్లను తింటున్నా లేదా జ్యూస్‌ను తాగుతున్నా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

నోటి దుర్వాసనకు చెక్..: బత్తాయి పండ్లలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. జలుబు, జ్వరం వచ్చినప్పుడు రోజుకు 2 సార్లు ఈ పండ్ల జ్యూస్‌ను తాగాలి. దీంతో త్వరగా కోలుకుంటారు. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. చురుగ్గా మారుతారు. బత్తాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది దంతాలు, చిగుళ్లను దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. బత్తాయి పండ్లను తింటే నోట్లో లాలాజలం అధికంగా స్రవించబడుతుంది. ఇది మనం తిన్న ఆహారాన్ని సులభంగా, త్వరగా జీర్ణం చేస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

మలబద్దకం ఉండదు..: బత్తాయి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. రోజూ ఉదయం సుఖ విరేచనం అవుతుంది. బత్తాయి పండ్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు, ఆమ్లాలు విడుదల అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఏదైనా వ్యాధి వచ్చిన వారు బత్తాయి పండ్ల రసాన్ని సేవిస్తుంటే త్వరగా శక్తి లభించి రోగం నుంచి త్వరగా కోలుకుంటారు. ఉదయం జాగింగ్ లేదా వాకింగ్, యోగా, వ్యాయామం చేసిన అనంతరం ఒక గ్లాస్ బత్తాయి పండ్ల రసం సేవిస్తే శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. ఎంత పనిచేసినా నీరసం, అలసట రావు. బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా టీ, కాఫీ వంటివి తాగకుండా బత్తాయి పండ్ల రసం తాగితే ఎంతో మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

విరేచనాల నుంచి ఉపశమనం..: బత్తాయి పండ్లలో ఉండే ఆమ్లాలు జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. అజీర్తితో బాధపడేవారికి బత్తాయి రసం ఔషధంగా పనిచేస్తుంది. బత్తాయి పండ్లలో ఉండే పొటాషియం విరేచనాలను తగ్గిస్తుంది. బాధితులు త్వరగా కోలుకునేలా చేస్తుంది. కామెర్లు వచ్చిన వారు ఈ పండ్ల రసం తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. వాంతులు, తలతిరగడం వంటి సమస్యలు ఉన్నవారు బత్తాయి పండ్ల రసం తాగితే మంచిది. గొంతు సంబంధ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు బత్తాయి రసం తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. రోజూ ఈ జ్యూస్‌ను సేవించడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా బత్తాయి పండ్లు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. కనుక ఇవి కనబడితే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.

# పొట్టను పట్టించుకుందాం



మన శరీరాలకు పోషణ మనం తినే ఆహారం నుంచే లభిస్తుంది. శరీరం బాగుండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇప్పుడు చాలామంది జంక్ ఫుడ్, రిఫైన్డ్ పిండి, చక్కెరలు, ఉప్పు, రసాయనాలు, ప్రిజర్వేటివ్‌లు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటున్నారు. ఇలాంటి ఆహారాలు జీర్ణ సమస్యలతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలకు బాటలు వేస్తాయి. అంతేకాదు మసాలా, వేపుడు ఆహారాలు కూడా పొట్టలో అసౌకర్యం కలుగజేస్తాయి. కాబట్టి, పొట్టకు మేలు చేసే ఆహారాన్ని మన భోజనంలో భాగం చేసుకోవాలి.

యోగర్ట్: పొట్ట ఆరోగ్యానికి యోగర్ట్ మంచి ఆహారం. రోజూ యోగర్ట్ తీసుకోవడంవల్ల జీర్ణ సమస్యలనుఅధిగమించవచ్చు. ఉదయం వేళలో, మధ్యాహ్నం భోజన సమయంలో యోగర్ట్ తీసుకోవడం మంచిది.

హోల్ గ్రెయిన్స్: ముతక ధాన్యాలు (హోల్‌గ్రెయిన్స్) పొట్టకు మేలుచేసేవిగా పరిగణిస్తారు. గోధుమలు, ఓట్స్, బియ్యం, ఇతర హోల్‌గ్రేన్స్ నుంచి ఆహారం తీసుకోవాలి. ఇవి పొట్టకు మంచివి. వీటిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

అరటిపండు: బాగా మాగిన అరటిపండు పొట్టకు ఎంతో మేలుచేస్తుంది. ఇందులో పొటాషియం ఉంటుంది. అరటిపండు తినడం వల్ల అరుగుదల మెరుగుపడుతుంది.

ఎన్నో పొట్ట సమస్యలు కూడా పారిపోతాయి. అరటిపండు తినడం పొట్టకు సంబంధించిన గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యలను తగ్గిస్తుంది. బొప్పడిపండు: బొప్పడిపండు అరుగుదలకు సహాయకారిగా ఉంటుంది. పొట్టను శుభ్రం చేసే పోషకాలకు ఇది గని. అలా బొప్పడిపండు మలబద్ధకాన్ని నివారిస్తుంది. అరుగుదల మొదలుకుని గుండెలో మంట, అజీర్తి తదితర సమస్యలను దూరం చేస్తుంది. అల్లం: అల్లాన్ని పొట్టకు మేలుచేసేదిగా పరిగణిస్తారు. వికారం, కడుపునొప్పితో బాధపడుతున్నవాళ్లకు అల్లం మంచిది. రోజువారీ గా భోజనంలో ఏదో విధంగా అల్లాన్ని చేర్చుకోవడం మంచిది.

# నల్ల జీలకర్రలో అనేక లాభాలు..!



జీలకర్రను మనం ఎప్పటి నుంచో వంట ఇంటి పోపు దినుసుగా ఉపయోగిస్తున్నాం. జీలకర్రను నిత్యం అనేక వంటల్లో వేస్తుంటారు. జీలకర్రను కూరల్లో వేస్తే కూరలు చక్కని వాసన వస్తాయి. రుచిగా కూడా ఉంటాయి. అయితే జీలకర్రలో మరో రకం జీలకర్ర కూడా ఉంటుంది. అదే నల్ల జీలకర్ర. దీన్ని చాలా మంది చూసి ఉండరు. కానీ నల్ల జీలకర్రను కూడా మనం ఉపయోగించవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. నల్ల జీలకర్రను ఒక టీస్పూన్ మోతాదు లో తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుండాలి. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. కీళ్ల నొప్పులు, వాపులకు..: నల్ల జీలకర్రలో అధికంగా ఉండే థైమోక్వినోన్ అనే యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. అందువల్ల ఈ జీలకర్రను వేసి మరిగించిన నీళ్లను రోజూ సేవిస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతా యి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. నల్ల జీలకర్రలో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. అంటే దీన్ని తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది.

# వేప పండ్ల గురించి ఈ నిజాలు తెలుసా..?

### ప్రకృతి మనకు అందించిన ఆరోగ్య ప్రదాయిని ఇవి..!

వేప చెట్టు లేని ఊరిలో అసలు ఉండకూడదు.. అని మన పూర్వీకులు చెబుతుండేవారు. ఎందుకంటే ఆయుర్వేద ప్రకారం వేప అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఈ చెట్టులోని ప్రతి భాగం మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకనే మన పెద్దలు వేప చెట్టు గురించి అంత గొప్పగా చెబుతుండేవారు. వేప చెట్టుకు చెందిన ఆకులు, బెరడు, పువ్వులు.. ఇలా అన్నీ ఉపయోగకరమే. అలాగే వేప పండ్లు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. వేప పండ్ల నుంచి నూనెను తీసి ఉపయోగిస్తుంటారు. వేప పండ్లను కొందరు ఎండబెట్టి డ్రై ఫ్రూట్స్ రూపంలో తింటారు. వే పండ్లను నేరుగా తింటే చేదుగా ఉంటాయి. కనుక వాటిని ఎండ బెట్టి తినవచ్చు. వేప పండ్లను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది.

నులి పురుగుల సమస్యకు..: వేప పండ్లలో యాంటీ వార్మ్ గుణాలు ఉంటాయి. అంటే పొట్టలో నులి పురుగులు ఉన్నవారు ఈ పండ్లను తింటే ఆ పురుగులు నశిస్తాయి. వేప పండ్లలో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే పురుగులను చంపేస్తాయి. దీంతో నులి పురుగుల సమస్య నుంచి బయట పడవచ్చు. పెద్దలకే కాదు ఈ చిట్కా పిల్లలకు కూడా మేలు చేస్తుంది. వేప పండ్లలో యాంటీ మలేరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తీసుకుంటే మలేరియా నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ పండ్లలో ఉండే సమ్మేళనాలు మలేరియాకు కారణం అయ్యే క్రిములను చంపేస్తాయి. దీంతో జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. వేప పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

చర్మ సమస్యలకు..: వేప పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలపై పడే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలు సురక్షితంగా



ఉంటాయి.క్యాన్సర్, గుండె జబ్బులవంటి ప్రాణాంతకవ్యాధులు రాకుం డా అడ్డుకోవచ్చు. వేప పండ్ల గుజ్జును రాస్తుంటే ఎలాంటి చర్మ సమస్యలు అయినా ఇట్టే తగ్గిపోతాయి. గజ్జి, తామరతోపాటు చర్మంపై వచ్చే దురదలు, దద్దుర్లు తగ్గిపోతాయి. వేప పండ్లలో యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. వేప పండ్లు అందుబాటులో లేకపోతే వాటి నుంచి తీసిన నూనెను కూడా చర్మ సమస్యలను తగ్గించేందుకు ఉపయోగించవచ్చు. జీర్ణ వ్యవస్థకు..: వేప పండ్లను తింటుంటే జీర్ణ వ్యవస్థకు ఎంతగానో మేలు జరుగుతుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. మలబద్ధకం నుంచి బయటపడతారు. గ్యాస్,అసిడిటీ, కడుపుఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం శుభ్రంగా మారుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు వేప పండ్లలో ఉన్నాయని ఆయుర్వేదం చెబుతోంది. వేప పండ్లను రోజూ తింటుంటే రక్తంశుద్ధి అవుతుంది.దీంతో రక్త సంబంధ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. వేప పండ్లలో సహజసిద్ధమైన ఇన్‌సెక్టిసైడల్ గుణాలు ఉంటాయి. అంటే ఈ పండ్ల ద్వారా పురుగులు, క్రిమి కీటకాలను నాశనం చేయవచ్చు. ముఖ్యంగా వ్యవసాయం చేసేవారికి ఈ పండ్లు సహజసిద్ధమైన ఎరువుగా, పోషక పదార్థంగా ఉపయోగ పడతాయి. దీంతో పంటను నాశనం చేసే పురుగులు, క్రిమికీటకాలు నశిస్తాయి. అలాగే పంటకు పోషణ లభించి దిగుబడి ఎక్కువగా వస్తుంది. ఇలా వేప పండ్లతో అనేక లాభాలను పొందవచ్చు.

# మన చుట్టూ పరిసరాల్లోనే కనిపించే పువ్వులు ఇవి..

### విడిచిపెట్టకుండా తెచ్చి వాడండి.. ఎందుకంటే..?



చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా నీలి రంగులో ఉండే ఈ పువ్వులను మీరు గమనించారా..? ఇవి మన చుట్టూ పరిసరాల్లోనే కనిపిస్తుంటాయి. శంఖపుష్పి అనే తీగ జాతికి చెందిన మొక్కకు ఈ పువ్వులు పూస్తాయి. ఈ పువ్వులు తెలుపు లేదా నీలి రంగులో ఉంటాయి. అయినప్పటికీ నీలి రంగు పువ్వులతోనే మనకు ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. ఆయుర్వేదంలో పలు రకాల ఔషధాలను తయారు చేయడంతోపాటు పలు వ్యాధులను నయం చేసేందుకు శంఖపుష్పి మొక్కను ఉపయోగిస్తుంటారు. ఈ మొక్కకు చెందిన తీగ, వేర్లు, ఆకులు కూడా ఉపయోగకరమే. అయితే సాధారణంగా ఈ మొక్కకు పూసే నీలి రంగు పువ్వులనే అధికంగా ఉపయోగిస్తుంటారు. ఈ పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి.

మెదడుకు టానిక్..: శంఖపుష్పి పువ్వులను వాడడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఏకాగ్రతగా పనిచేస్తారు. ఏదైనా అంశంపై ఎక్కువగా దృష్టి పెట్టగలుగుతారు. దీంతో ఆలోచనా శక్తి పెరుగుతుంది. పనిచేసే విషయాల్లో రాణిస్తారు. తెలివి తేటలు పెరుగుతాయి. మెదడు వికాసం చెంది యాక్టివ్‌గా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. బద్దకం పోతుంది. ఎల్లప్పుడూ ఉత్సాహంగా కనిపిస్తారు. మానసిక శక్తి పెరుగుతుంది. మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్‌తో బాధపడుతున్నవారికి ఈ పువ్వులు చక్కని ఔధషంలా పనిచేస్తాయి. మానసికంగా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. శంఖపుష్పి మెదడుకు టానిక్‌లా పనిచేస్తుంది. మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా చూసుకోవచ్చు.

గాఢ నిద్ర కోసం..: శంఖపుష్పి పువ్వులను వాడితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మరుసటి రోజు ఉదయం ఉత్సాహంగా నిద్ర లేస్తారు. ఈ పువ్వుల్లో బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. శంఖపుష్పి పువ్వుల్లో హైపో లిపిడెమిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పువ్వులను వాడితే శరీరంలోని కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఎలా వాడాలి..?: శంఖపుష్పి పువ్వుల్లో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడేలా చేస్తాయి. శంఖపుష్పిని వాడడం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. ఇలా ఈ పువ్వులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే ఈ పువ్వులను ఎలా వాడాలంటే.. నాలుగైదు శంఖపుష్పి పువ్వులను తీసుకుని నీటిలో వేసి మరిగించి అనంతరం వడకట్టాలి. ఈ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగేయాలి. ఈ విధంగా శంఖపుష్పి పువ్వులను వాడుతుంటే ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు.

# గౌట్‌కు మందు కాకరకాయ



ప్రస్తుతం మనదేశంలో చాలామంది యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడుతున్నారు. మన శరీరంలో ప్యూరిన్ అనే మూలకం విచ్ఛిన్నం వల్ల యూరిక్ ఆమ్లం తయారవుతుంది. ఇది రక్తం ద్వారా కిడ్నీలకు చేరుతుంది. మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుంది. అయితే, యూరిక్ ఆమ్లం మూత్రంలో బయటికి వెళ్లనప్పుడు శరీరంలో దాని పరిమాణం పెరుగుతూ వస్తుంది. దీనివల్ల కీళ్లనొప్పులు వస్తాయి. లేవడం, కూర్చోవడం కష్టమైపోతుంది. దీన్నే గౌట్ అని పిలుస్తారు. యూరిక్ ఆమ్లం పేరుకోవడం వల్ల గుండెజబ్బులు, అధిక రక్తపోటు, కిడ్నీలో రాళ్లు, ఆర్థరైటిస్ లాంటి సమస్యలూ తలెత్తుతాయి. కాబట్టి, దీన్ని సరైన సమయంలో గుర్తించి అదుపులో పెట్టుకోవాలి. ఈ దిశగా కాకరకాయ జ్యూస్ మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఆహార విధానంలో ఏవైనా మార్పులు చేసుకోవడానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరి.

కాకరకాయ జ్యూస్ ప్రయోజనాలు ఏంటో చూద్దాం

యూరిక్ ఆమ్లం తగ్గింపులో కాకరలో ఔషధ గుణాలు అపారం. ఓ గ్లాసెడు కాకరకాయ రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ ఆమ్లం స్థాయిలు సహజంగానే తగ్గిపోతాయి. కాకరలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, కాల్షియం, బీటా కెరాటిన్ లాంటివి సమృద్ధిగా ఉంటాయి. ఇవి గౌట్ నివారణలో దోహదపడతాయి.

మధుమేహానికి మందుగా: మధుమేహం నియంత్రణలో కూడా కాకరకాయ ఎంతో ప్రయోజనకారి. విటమిన్ ఎ, సి, బీటా కెరాటిన్, ఇతర మినరల్స్, ఫైబర్ వల్ల ఇది ఇన్సులిన్‌లా పనిచేస్తుంది. రక్తంలో పెరిగే చక్కెర స్థాయుల నిర్వహణలో గొప్పగా ఉపయోగపడుతుంది.

ఎలా తీసుకోవాలి?: ప్రతిరోజూ పొద్దునే పరగడుపున ఓ సగం కప్పు కాకరకాయ జ్యూస్ తీసుకోవాలి. దీనికి సైంధవ లవణం, లేదంటే నిమ్మరసం కలుపుకొంటే చేదు తగ్గుతుంది. గౌట్, ఆర్థరైటిస్ సమస్యల విషయంలో కాకరకాయ జ్యూస్ మేలుచేస్తుంది. జ్యూస్ ఒక్కటి మాత్రమే కాకుండా, కాకరకాయతో రకరకాల కూరలు చేసుకుని తినడమూ మంచిదే. కాకరకాయ పొడి కూడా తీసుకోవచ్చు. దీనికోసం కాకరకాయను బాగా కడగాలి. ఆ తర్వాత దాన్ని ముక్కలుగా చేసి, నీడలో ఆరబెట్టాలి. ఆ తర్వాత వాటిని నూరి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని రోజూ పొద్దునే సగం టీస్పూన్ గానీ, టీస్పూన్ గానీ నీళ్లతో కలుపుకొని సేవించాలి.

# ఏథర్ రిజ్టా విక్రయాల్లో దూకుడు!



భారతదేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఒక ప్రధాన మైలురాయిని సాధించింది. కంపెనీ మొత్తం అమ్మకాలు 600,000 యూనిట్లను అధిగమించాయి. ప్రభుత్వ డేటా ప్లాట్‌ఫామ్ అయిన వాహన్ పోర్టల్ ప్రకారం..ఏథర్ ఇప్పటివరకు మొత్తం 604,997 యూనిట్లను విక్రయించింది. దీనితో ఈ కంపెనీ భారతదేశపు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో అగ్ర మూడు కంపెనీలలో ఒకటిగా నిలిచింది. 2018లో మొదలైన ఏథర్ ప్రయాణం, 2022లో వృద్ధి వేగవంతమైంది. ఆ సంవత్సరంలో 51,811 యూనిట్లు అమ్ముడయ్యాయి. తదనంతరం 2023లో మొత్తం అమ్మకాలు 1.26 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. 2025 నాటికీ 201,129 యూనిట్లను విక్రయించి, 2026లో ప్రారంభం నుండి ఏప్రిల్ 22 మధ్య, ఏథర్ 99,159 యూనిట్లను విక్రయించి, బలమైన డిమాండ్‌ను ప్రదర్శించింది.

ఏథర్ అత్యధికంగా అమ్ముడయ్యే స్కూటర్ ఏథర్ రిజ్టా. కంపెనీ మొత్తం అమ్మకాలలో ఇది ఒక్కటే సుమారు 70–75% వాటాను కలిగి ఉంది. కంపెనీ టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్ వంటి మోడళ్లతో పోటీ పడటానికి ప్రత్యేకంగా రిజ్టాను ప్రారంభించింది. దీని అతిపెద్ద ప్రత్యేకత దాని బ్యాటరీ–యాజ్–ఎ–సర్వీస్ (దీఖుూ) మోడల్. ఇది వినియోగదారులకు తక్కువ ధరను అందిస్తుంది. దీని ప్రారంభ ఎక్స్–షోరూమ్ ధర సుమారు రూ.1.16 లక్షలు కాగా, దీఖుూ మోడల్‌తో దీని ధర సుమారు రూ.76,000కు తగ్గుతుంది. ఏథర్ ఎనర్జీ ఇప్పుడు తన తయారీ సామర్థ్యాన్ని వేగంగా విస్తరించడానికి కృషి చేస్తోంది. కంపెనీ తన వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 420,000 యూనిట్ల నుండి 1420,000 యూనిట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీకి హోసూర్‌లో రెండు ప్లాంట్లు ఉన్నాయి. అదనంగా, ఛత్రపతి సంభాజీనగర్‌లో మూడవ ప్లాంట్ నిర్మిస్తోంది. దీని మొదటి దశ 2026 ద్వితీయార్థంలో ప్రారంభమవుతుందని అంచనా! వేగంగా విస్తరిస్తున్న నెట్‌వర్క్ ఏథర్ దేశవ్యాప్తంగా తన సేవా కేంద్రాలను వేగంగా విస్తరిస్తోంది. కంపెనీకి ఇప్పుడు 700కు పైగా టచ్‌పాయింట్లు ఉన్నాయి. కేవలం 2026లోనే, కంపెనీ తన నెట్‌వర్క్‌ను 277 నుండి దాదాపు 500 టచ్‌పాయింట్లకు విస్తరించింది. రాబోయే సంవత్సరాల్లో ఏథర్ భారతదేశం అంతటా తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉందని ఇది స్పష్టంగా సూచిస్తుంది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ..!




దేశ జీడీపీ ఈసారి తగ్గొచ్చు శ్రీ 6.3 శాతానికే పరిమితమంటున్న ఏడీబీ

సమర్‌కండ్ (ఉజ్బెకిస్థాన్)/న్యూఢిల్లీ : అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027–28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరుగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి.

ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది.

# 100 జీసీసీల ఏర్పాటు లక్ష్యం...!



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : రాష్ట్రంలో ఈ ఏడాది 100 జీసీసీ(గ్లోబల్ కెపబిలిటీ సెంటర్)ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటి ద్వారా లక్ష మంది ఐటీ నిపుణులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం రసాయనాల తయారీలో ప్రపంచంలోని అతిపెద్ద సంస్థల్లో ఒకటైన 'బాడిస్చ్ అనిలిన్ ఉండ్ సోడా ఫ్యాబ్రిక్ (బీఏఎస్ఎఫ్)' హైదరాబాద్‌లో రెండు జీసీసీల ఏర్పాటు చేసేందుకు ముందుకురాగా.. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకార పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ కేవలం కార్యాలయాల కేంద్రంగా మాత్రమే కాకుండా.. ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కృత్రిమ మేధస్సు ఆధారిత కేంద్రం ఐకామ్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, 200 ఎకరాల్లో ఏఐసిటీ, క్వాంటమ్ హబ్, జీవ విజ్ఞాన పరిశోధనా సంస్థ '1బయోల్యాబ్'లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. బీఏఎస్ఎఫ్‌తో కొత్తగా మూడు వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఐటీపీ ఏరో–ఇండియా' ప్లాంట్ భూమి పూజరంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్ (ఫేజ్–3)లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో–ఇండియా' ప్లాంట్‌కు మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు. ఈ ప్లాంట్ 2027 నాటికి ప్రారంభం కానున్నట్టు మంత్రి తెలిపారు. ప్రిసిషన్ ఇంజినీరింగ్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో కొత్తగా 350 మందికి ఉపాధి లభించనుంది. ఈ సంఖ్య రాబోయే రోజుల్లో 600కి పెరుగనున్నది.తెలంగాణ వార్తలుపరిశ్రమలకు ఇంజినీర్ల శిక్షణ బాధ్యతలురాష్ట్రంలో ఏటా చదువులు పూర్తి చేసుకుంటున్న 2 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టభద్రుల శిక్షణ ఇచ్చి ఉద్యోగాలకు ఈ మేరకు మంగళవారం పీఎస్ఆర్ టెక్ హబ్ సంస్థ పదేండ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. టెక్నాలజీ రంగంలో నిత్యం ఎదురయ్యే పెను సవాళ్లను అధిగమించి పదేండ్లలో రూ.120 కోట్ల సంస్థగా నిలదొక్కుకునేలా చేయడం పట్ల సంస్థ అధినేత శ్రీరంగారావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# ఎస్బీఐలో ఉద్యోగుల సమ్మె




న్యూఢిల్లీ, : ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఉద్యోగులు సమ్మె బాటపట్టారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25 నుంచి 26 వరకు రెండు రోజుల పాటు మెరుపు సమ్మె చేస్తున్నట్టు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రకటించింది. పెన్షన్ ఫండ్ మేనేజర్ ఆప్షన్‌తోపాటు మరో 16 డిమాండ్లు నెరవేర్చడం లేదని యాజమాన్యంపై ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేశాయి.

# స్టార్ హెల్త్ 1,254 కోట్ల క్లెయిం సెటిల్‌మెంట్




హైదరాబాద్, : గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలు క్లెయిం చేశామని స్టార్ హెల్త్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు. అంతక్రితం ఏడాది చేసిన రూ.1,014 కోట్ల కంటే ఇది 24 శాతం అధికమని పేర్కొన్నారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 10 శాతంగా ఉండగా, వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఇది 12 శాతం నుంచి 15 శాతానికి పెరుగనున్నదని ఆశిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే సంస్థ 35 హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్లను విక్రయిస్తున్నది.

# ఈ ఆర్థిక సంవత్సరంలో 25,000 మంది ఫ్రెషర్ల నియామకం




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27)లో 25,000 మంది ఫ్రెషర్లను నియమించుకోబోతున్నట్లు ప్రముఖ ఐటీ సేవల సంస్థ టీసీఎస్ ఎండీ, సీఈఓ కె.కృతివాసన్ వెల్లడించారు. గిరాకీ ఆధారంగా మరింత మందిని నియమించుకుంటామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం (2025–26)లో టీసీఎస్ 44,000 మంది ఫ్రెషర్లకు అవకాశం కల్పించింది. ప్రైవేటు రంగంలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థగా నిలిచింది. ఇతర కంపెనీల నుంచి ఉద్యోగులను నియమించుకునే విషయంలో కంపెనీ ఏమైనా మార్పులు చేసిందా? అని కృతివాసన్‌ను ప్రశ్నించగా.. సాధారణంగా ఒక ఫ్రెషర్‌కి శిక్షణ ఇచ్చి అతడు పూర్తి స్థాయి ఉద్యోగిగా మారడానికి 9 నెలల సమయం పడుతుందన్నారు. ఇతర కంపెనీ ఉద్యోగి అయితే వెంటనే అందుబాటులోకి వస్తారన్నారు. వ్యాపార అవసరాల ఆధారంగా నియామక వ్యూహాలు మారుతూ ఉంటాయని పేర్కొన్నారు. గడిచిన మూడేళ్లలో కనీసం 40,000 లేదా అంతకంటే ఎక్కువ మంది ఫ్రెషర్లను కంపెనీ నియమించుకుంటూ వచ్చిందని పేర్కొన్నారు. 2025–26లో 12,000 మంది ఉద్యోగులను టీసీఎస్ తొలగించింది. కంపెనీలో మెరుగైన పని తీరు కనబరిచినంత వరకు కెరీర్‌కు ఇబ్బంది ఉండదని కృతివాసన్ భరోసా ఇచ్చారు. గత ఏడాది కోతలకు, కృత్రిమ మేధ (ఏఐ) కారణమన్న వాదనలను తోసిపుచ్చారు.

# చైనాపై 50% అదనపు సుంకాలు విధిస్తాం...



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి చైనాపై బెదిరింపులకు దిగారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తే చైనాపై 50% వరకు అదనపు సుంకాలు విధిస్తామని ఆయన ప్రకటించారు. ఈ చర్య ద్వారా ఇరాన్ ఆర్థిక వనరులను అడ్డుకోవడం, చైనా వాణిజ్య ఆధిపత్యాన్ని నిరోధించడం అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ చైనా ఇరాన్ నుంచి చమురును ప్రధానంగా కొనుగోలు చేస్తోంది. ఇది ఇరాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి సహాయపడుతున్నందున ఈ హెచ్చరిక జారీ చేయబడింది.

చైనా నుంచి వచ్చే ఉత్పత్తులపై అదనపు పన్నులు విధిస్తానని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగితే, ఈ చర్యలను మరింత కఠినతరం చేస్తామని, 50% పన్ను విధిస్తామని ట్రంప్ అన్నారు. ఇరాన్‌తో చైనా చమురు వాణిజ్యాన్ని నిలిపివేసి, దానికి బదులుగా వెనిజులా నుంచి తక్కువ ధరకు ఇంధనాన్ని అందిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను దుర్వినియోగం చేసి ఇరాన్ ఆయుధాలను నిల్వ చేసుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. అమెరికా ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని చైనా రాయబార కార్యాలయం ఒక అధికారిక ప్రకటనలో స్పందించింది. తాము యుద్ధంలో ఏ పక్షానికీ ఆయుధాలు అందించడం లేదని కూడా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక శక్తుల మధ్య జరుగుతున్న ఈ పోరాటం ప్రపంచ మార్కెట్‌పై తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది. సరఫరా గొలుసును ప్రభావితం చేయడంతో పాటు, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తుల ధరల పెరుగుదలకు కూడా దారితీయవచ్చు. ఇరాన్‌ను ఆర్థికంగా ఏకాకిని చేయాలన్న అమెరికా ప్రయత్నాలకు చైనా సహకారం ఒక అడ్డంకిగా ఉంది. ఈ పరిస్థితుల్లో, వాణిజ్య సుంకాలను పెంచడం ద్వారా ట్రంప్ చైనాపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ చర్యలు కొత్త వాణిజ్య యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# ఏఐతో భవిష్యత్తు..!

నలభై ఆరేళ్ల క్రితం అంటే 1980లో దేశంలో కంప్యూటరీకరణను విస్తరింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా ఆందోళనలు తలెత్తాయి. 1984 సంవత్సరాన్ని 'యాంటీ కంప్యూటరైజేషన్ సంవత్సరం'గా పరిగణించారు. దీంతో తమ ఉద్యోగాలు పోతాయని, ఆర్థికంగా దెబ్బతింటాయని, దేశంలో తీవ్ర పరిస్థితులు తలెత్తుతాయని కార్మికులు నిరసన ప్రదర్శనలు సాగించారు. అయితే రానురాను డిజిటల్ టెక్నాలజీని అమలు లోకి విస్తారంగా తీసుకు రావడంతో సమాజంలోని అన్ని వర్గాల్లో, దేశం మొత్తం మీద ఆలోచనల్లో మార్పురావడం ప్రారంభమైంది. కంప్యూటర్లు, ఆధునిక సాంకేతికత భారీగా ఉద్యోగాలు కల్పిస్తాయని, జీవితంలో అనేక విధాలుగా ఉపయోగపడతాయని నమ్మకం పెరిగింది. ఏఐ (కృత్రిమ మేధ) ఆధునిక ప్రపంచంలో కీలకమైన కేంద్రంగా వర్ధిల్లుతోంది. ఇప్పుడు ఎక్కడ విన్నా ఏఐ గురించే చర్చ వినిపిస్తోంది. మానవ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నో పెద్దమార్పులు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐ అన్నది అత్యంత శక్తివంతమైన, అతి గొప్ప ఆవిష్కరణల్లో ఒకటిగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ సాంకేతిక నాయకత్వంలో భారత్ అగ్రస్థానం సాధించాలన్న లక్ష్యంతో ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' ప్రారంభం కావడం చెప్పుకోదగిన ఘట్టం. ఏఐ యుగం నియమాలు, ప్రమాణాలు, అవకాశాలను రూపొందించడంలో మనదేశం కీలకంగా ఉండాలనే ప్రధాన లక్ష్యంతో ఏర్పాటైన ఈ సదస్సు గురించి ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందని వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే దేశంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పరిపాలన, వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు 22 రంగాల్లోని 17 రంగాల కంపెనీలు తమను తాము ఏఐ సాంతికత దిశగా మార్చుకోవలసిన ఒత్తిడి ఎక్కువగా ఉంది. ఏఐతో ఎక్కువ అనుబంధం ఉన్న ఐటి వంటి రంగాల్లో పెద్ద మార్పులు వస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ ఏఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ వచ్చే 18 నెలల్లో కంప్యూటర్ ఉద్యోగాలన్నీ ఏఐతో భర్తీ అవుతాయని అంచనా వేశారు. ఏఐ వల్ల 2035 నాటికి ప్రపంచ జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) లో 15 శాతం పాయింట్లు పెరగవచ్చని ఏడాది క్రితం ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ అనే సంస్థ అంచనా వేసింది. అంటే ప్రతి సంవత్సరం సుమారు 1 శాతం అదనపు అభివృద్ధి తథ్యమన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ సదస్సు ఒక బలీయమైన జాతీయ ఏఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి మాత్రమే ప్రయత్నించకుండా ప్రపంచ దక్షిణార్థ దేశాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలన్న తపన కనిపిస్తోంది. ఆయా దేశాలు కృత్రిమ మేధపై తమ ప్రణాళికలను ఈ వేదికపై వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఏఐ ప్రణాళికలకు సంబంధించి భారత్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఈ సాంకేతికతకు కావలసిన కనీస సెమీ కండక్టర్లు లేదా కంప్యూటర్ చిప్‌లు తయారు చేసే సామర్థం ఇంకా భారత్‌కు అలవడ లేదు. ప్రస్తుతం దేశంలో ఏఐ సంపూర్ణ సామర్థంతో ఏ కంపెనీ లేదు. అలాగేమెగా డేటా సెంటర్లు లేవు. పాత్రధారులు, నాటకం స్క్రిప్టు, కనీసం వేదిక లేకుండా ఏదైనా నాటకం ఎలా ప్రదర్శించలేరో అలాగే క్షేత్రస్థాయిలో కనీస మౌలిక అవసరాలులేకుండా ఏఐ సాంకేతికతను సాధించడం కష్టతరమే. అయినప్పటికీ ఏఐకి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ గత కొన్నేళ్లుగా ఏర్పడిచిగుళ్లు మొలకెత్తడం ప్రారంభమైంది. రెండేళ్లుగా సెమీ కండక్టర్ల తయారీ అత్యంత నాటకీయంగా ఆవిర్భావమైంది. ఈ ఏడాది జనవరి నాటికి దేశం లోని ఆరు రాష్ట్రాల్లో 10 సెమీ కండక్టర్ తయారీ ప్రాజెక్టులు వచ్చాయని, వీటిలో కొన్ని ఆన్‌లైన్‌లో ఉన్నాయని ప్రభుత్వం అంచనాగా చెబుతోంది. ఇక రెండో అంశం..దేశంలో మెగా డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించడం గత ఏడాది గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, డిజిటల్ కనెక్షన్, తదితర ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలు 2030 వరకు ఏఐ, క్లౌడ్ మౌలిక సదుపాయాల్లో దాదాపు 68 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాయి.

ఈ మేరకు చిప్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పర్యావరణం నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే చెప్పవచ్చు. జెన్‌సెన్ హుయాంగ్, గూగుల్ సిఇఒ సుందర్‌పి చాయ్, తదితరులు భావితరానికి ఏఐ సాంకేతిక కేంద్రంగా భారత్ వర్ధిల్లు తుందని, ఏఐని భారత్ ముందుకు తీసుకెళ్తుందని అభిప్రాయాలతో దృఢమైన విశ్వాసం వెలిబుచ్చడం గమనార్హం. భారత్‌లో మానవ వనరులకు లోటు లేదని, ఏఐ అమలు స్థాయి మరింత ముందుకు వెళ్తుందని చెబుతున్నారు. ఇప్పటికే ఏఐ ఫ్రంట్యర్ చాట్ జిపిటిలో ప్రపంచం మొత్తం మీద రెండో భారీ మార్కెట్‌గా భారత్ ఉంటోందని ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సామ్ అల్ట్‌మాన్ అంగీకరించారు. ఏఐ నమ్మదగిన ముఖ్యమైన మార్కెట్‌గా అభివర్ణించారు. ఇవన్నీ ఏఐ సంస్థలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా మారుస్తున్నాయి. ఏఐ వల్ల పలు ఉద్యోగాలకు పోతాయని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రముఖ బిలియనీర్, పారిశ్రామిక వేత్త వినోద్ ఖోస్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ టూల్స్ రాబోయే ఐదేళ్లలో ఐటీ సేవలు, బీపీఓ ఉద్యోగాలు దాదాపు కనమరుగవుతాయని అంచనా వేశారు.



# యువనేతలకు పోటీ చేసేదెక్కడ..!

నెల్లూరు: వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు..క్యాడర్..డైలమాలో ఉంటే..కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట.వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నామ్. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారటవిజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ..బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే..ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేకపోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు..కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి..మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట.ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు.

దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు.కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అదాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట.ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుం టూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని..లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు జగన్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారట. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కీలక నేతలు పోటీ చేసే స్థానాలపై వైసీపీ అధినేత ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనన్నది సస్పెన్స్‌గా మారింది.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వ విద్యార్థి ప్రింటర్ బహుకరణ..

ఏన్కూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు చదువుకున్న కళాశాల స్థితిగతులు ఏవిధంగా ఉంది, అని చూడటానికి వచ్చిన విద్యార్థికి కళాశాలలో ప్రింటర్ లేక ఇబ్బందులకు గురవుతున్నామని ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకున్న పూర్వ విద్యార్థి గంగవరపు రమేష్ ఆన్లైన్లో ప్రింటర్ ఆర్డర్ చేసి పదివేల రూపాయలు విలువగల ప్రింటర్‌ను ఆన్లైన్ ద్వారా అందజేశాడు. దీంతో కళాశాలకువచ్చిన ప్రింటర్‌ను జూనియర్ అసిస్టెంట్ యం.లావణ్య ప్రింటర్ను అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.సింహాచలం కోరిక మేరకు పూర్వ విద్యార్థి రమేష్ తక్షణమే ప్రింటర్ ఆన్లైన్ ద్వారా ఇప్పించడంతో కళాశాల సిబ్బంది,ఆధ్యాపక, ఆధ్యాపకేతర బృందం, పూర్వ విద్యార్థి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత 30 ఏళ్ల క్రితం చదువుకున్న కళాశాలను గుర్తుంచుకొని, తనకు చేతనైనంత రీతిలో స్పందించినందుకు పలువురు అభినందించారు.

# మళ్లీ గుడివాడ రాజకీయాల్లోకి నాని

విజయవాడ, : మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ రాజకీయాల్లోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల రాజకీయ కార్యక్రమంలో ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో కోర్టు వాయిదాలకు.. ముందస్తు బెయిల్ షరతుల్లో భాగంగా పోలీస్ స్టేషన్లలో సంతకాలు పెట్టడానికి వచ్చి వెళ్లిపోయేవారు. కానీ ఈ సారి రాజకీయ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని, గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆ తర్వాత, వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు పునాదులు వేశారని కొడాలి నాని తెలిపారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి అయ్యాయన్నారు. మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని కానీ వాటిని పూర్తి చేయలేదన్నారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలంటే మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారని కొడాలి వివరించారు. తమ ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని కొడాలి నాని ప్రకటించారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తమ సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు. కొడాలి నాని ప్రభుత్వం మారగానే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటారని అనుకున్నారు. కానీ ఆయన గుడివాడకు రాకుండా ఉండటంతో పాటు గుండెనొప్పితో ఆస్పత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్నారు. ముంబైలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. దీంతో ఆయన కోలుకోవడానికి సమయం పట్టింది. రెడ్ బుక్ లో మొదటి పేరు కొడాలి నానితే ఉంటుందని టీడీపీ వర్గాలు చెబుతూ ఉంటాయి. ఆయన వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల పాటు విపరీతమైన భాషను ఉపయోగించేవారు. ఇప్పుడు ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉండటంతో..టీడీపీ క్యాడర్ కూడా రెడ్ బుక్ మళ్లీ రెడీ అవుతుందని నమ్ముతున్నారు .

# గ్రేటర్ హైదరాబాద్ ఆఫీసులోనే నీళ్లు ల్లేవ్..?

హైదారబాద్: హైదరాబాద్‌ను విశ్వనగరంగా మారుస్తాం, ఇంటింటికీ 24 గంటల మంచినీరు ఇస్తాం అని ప్రగల్భాలు పలికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలకు.. సొంత ఆఫీసులో నీటి కష్టాలు తీర్చడం చేతకావడం లేదు. నగర ప్రజల దాహార్తిని తీర్చాల్సిన బల్దియా ప్రధాన కార్యాల యంలోనే గత రెండు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది.ట్యాంక్ బండ్ పక్కన ఠీవిగా కనిపించే ఈ పరిపాలనా భవనంలో బుధవారం మధ్యాహ్నం మొదలైన నీటి సమస్య గురువారం రాత్రి వరకు పరిష్కారం కాకపోవడంతో అధికారులు, సిబ్బంది, సందర్శకులు అల్లాడిపోయారు. జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీసులో గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఏడవ అంతస్తు వరకు నీటి సరఫరా వ్యవస్థ కుప్పకూలింది. మోటార్లు మొరాయించాయో, పైపులైన్లు పగిలాయో తెలియదు కానీ కార్యాలయంలోని ఏ ఒక్క నల్లాలోనూ చుక్క నీరు రాలేదు. మేయర్ విజయలక్ష్మి, కమిషనర్, అదనపు కమిషనర్లు, విభాగాధిపతులు కొలువుదీరే భవనంలోనే 24 గంటలకు పైగా నీటి సరఫరా నిలిచిపో వడం బల్దియా పనితీరుకు అద్దం పడుతోంది. నీటి సరఫరా లేకపోవడంతోభవనంలోని వాష్‌రూమ్‌లు, టాయిలెట్లు అధ్వానంగా తయారయ్యాయి. నీళ్లు లేక ఫ్లష్‌లు పని చేయక, దుర్వాసన వెదజల్లుతుండటంతో కారిడార్లలో నడవడమే కష్టంగా మారింది. ముఖ్యంగా వందలాదిగా ఉన్న మహిళా ఉద్యోగులు వాష్‌రూమ్‌లకు వెళ్లలేక, బయటకు చెప్పుకోలేక నరకం అనుభవించారు.

అత్యవసర పరిస్థితు ల్లో పక్కనే ఉన్న వేరే భవనాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.నగర నలుమూలల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం, జనన మరణ ధృవీకరణ పత్రాల కోసం, టౌన్ ప్లానింగ్ పనుల కోసం హెడ్ ఆఫీసుకు వచ్చే సామాన్య జనం పరిస్థితి మరీ దారుణంగా ఉంది.దాహం వేస్తే మంచి నీళ్లు దొరక్క, టాయిలెట్లకు వెళ్లే దారిలేక వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఊరం దరికీ నీళ్లు పోస్తున్నామంటారు.. ఇక్కడేమో గొంతు తడుపుకోవడానికి కూడా దిక్కులేదు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.సాధార ణంగా నగరంలో ఎక్కడ నీటి సమస్య వచ్చినా వాటర్ ట్యాంకర్లు పంపించే జీహెచ్‌ఎంసీ..

తన సొంత ఆఫీసులో నీళ్లు లేకపోతే ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయడంలో ఘోరంగా విఫలమైంది. బిల్డింగ్ మెయి ంటెనెన్స్ విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు. సమస్య మొదలై 30 గంటలు దాటుతున్నా కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని నింపే ప్రయత్నం చేయలేదని ఆరోపిస్తున్నారు.

నీటి కొరత కారణంగా ఉద్యోగులు పడ్డ పాట్లు అన్నీ ఇన్నీ కావు. బుధవారం, గురువారం మధ్యాహ్న సమయాల్లో లంచ్ చేద్దామంటే కనీసం చేతులు కడుక్కోవడానికి, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి కూడా నీళ్లు లేని దుస్థితి నెలకొంది. చాలామంది సిబ్బంది తెచ్చుకున్న లంచ్ బాక్సు లను అలాగే వెనక్కి తీసుకెళ్లారు.

మరికొందరు ఆకలికి తట్టుకోలేక క్యాంటీన్లలో కొనుక్కున్న వాటర్ బాటిళ్ల నీటితో చేతులు కడుక్కుని భోజనం కానిచ్చారు. చిన్న చిన్న అవసరాలకు కూడా బయట నుంచి నీళ్లు కొనుక్కోవాల్సి రావడంతో సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# వివాదంలో దువ్వాడ శ్రీనివాస్ జంట?



హైదారబాద్: లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని,తన పాపులారి టీని మరింత పెంచు కుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమ ంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్,మాధురిలు వివాదంలో చిక్కుకున్నా రు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫా మ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకు ంటున్నారనే సమాచారంతో.. ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భం గా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తో ంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యం తో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్‌ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తు తం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం. 2024 లో ఆయన తన కుటుంబా న్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితోకలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంటవ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇకఅప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళ్తున్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు. ఇక రెండో వారం తనే తనూజతో డైరెక్ట్ నామినేషన్ చేయించుకొని, బిగ్‌బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయి బయటికొచ్చేసింది. శివాజీకి ఇచ్చిన ఇంటర్వ్యూ,మరో యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ తెగ వైరల్ అయ్యాయి.

# రుణమాఫీతోనే తెలంగాణలోనే అప్పుల తక్కువ

హైదరాబాద్: ఏపీ,తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే తెలంగాణ రైతులకు తక్కువగా అప్పులు ఉన్నాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. 2025 డిసెంబరు నాటికి తెలంగాణ రైతుల అప్పు రూ.1.75 లక్షల కోట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రూ.2 లక్షల రుణమాఫీ వల్లే ఈ లబ్ధి చేకూరిందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. మరోవైపు, బహిరంగ మార్కెట్ రుణాల సేకరణలో తెలంగాణ రూ.69,300 కోట్లతో దేశంలోనే మూడో స్థానంలోనిలిచింది.ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే.. తెలంగాణలో రైతులకు రుణభారం తక్కువగా ఉందట. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి పార్లమెం ట్‌లో వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో రైతులకు ఉన్న అప్పుల మొత్తంపై తమిళనాడు ఎంపీ ఎ.రాజా లోక్‌సభలో ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్నకు ఆర్థికశాఖసహాయ మంత్రి పంకజ్ చౌధరి మం గళవారం లిఖితపూర్వక సమాధానమిచ్చారు.2025 డిసెంబరు 31 నాటికి తమిళనాడు అన్నదాతలపై రూ.5,0 6,290.45 కోట్లు, ఏపీ రైతులపై రూ.3,7 5,254.59 కోట్లు,కర్ణా టక రైతులపై రూ.2,10,244.47 కోట్ల అప్పుల భారం ఉందని వెల్లడించారు. ఇదే సమయంలో తెలంగాణ అన్నదాతలపై మాత్రం రూ.1,75,960.56 కోట్ల అప్పు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఇక బహిరంగ మార్కెట్ నుంచి రుణాల సేకరణలోతెలంగాణ ప్రభుత్వం మూడో స్థానంలో నిలిచిందని కేంద్రంస్పష్టం చేసింది. 2025-26ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసి కాల్లో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.69,300 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. రాష్ట్రాల రుణాలపై రాజ్యసభలో వైసీపీ సభ్యుడు గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు.మహారాష్ట్ర రూ.99 వేలకోట్లు, తమిళనాడు రూ.95 వేల కోట్లు తర్వాత మార్కెట్ నుంచి అత్యధిక మొత్తం రుణాలు సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో రాజస్థాన్ రూ.60 వేల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.56 వేల కోట్లు రుణాలుసేకరించినట్లు తెలిపారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో పలు విడతల్లో రుణామాఫీ చేసింది. దాదాపు 25 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశారు. అందుకు రూ.21 వేల కోట్లకుపైగా నిధులు విడుదల చేశారు. ఈ కారణంతోనే దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకు తక్కువ అప్పులున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అంటున్నారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్నారు.


# సుస్వర మంగళ




యాసిడ్ మంటల్లో.. ఆమె అందమైన ముఖం కాలిపోయింది. లేలేత చెక్కిళ్లను, కోటేరు లాంటి ముక్కు, పదాలు పలికే పెదాలను యాసిడ్ కాల్చివేసింది. ఆ దాడి ఆమె అందమైన రూపాన్నేకాదు ఆనందమయ జీవితాన్నీ అంధకారం చేసింది. స్నేహితుల సూటిపోటి మాటలకు బడికి దూరమైంది. కానీ, చదువుకు దూరం కాలేదు. యాసిడ్ తన రూపాన్ని కాల్చి వేసినా గొంతును తాకలేకపోయింది. ఆ గాత్రాన్ని ఆధారంగా చేసుకొని తన జీవితాన్ని సుస్వర భరితం చేసుకుంది. హిందుస్థానీ సంగీతంలో అనన్య సామాన్యమైన ప్రతిభ చాటింది. 'కాశీ కీ లత'గా గుర్తింపు పొందిన మంగళా కపూర్ జీవిత గాథ వెండితెరకెక్కింది. పార్లమెంట్ గౌరవాన్ని, పద్మశ్రీ పురస్కారాన్ని గెలుచుకున్న మంగళ స్వరరాగ గంగా ప్రవాహమిది! తన ఈడు పిల్లల్లాగే మంగళ ఆడుతూ, పాడుతూ ఉండేది. తనకు వారణాసి ఇరుకు వీధులు, పెద్దపెద్ద ఆలయాలు, గంగా నది తప్ప మరో ప్రపంచం తెలియదు. వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధిగాంచిన బెనారస్‌లో మంగళ వాళ్ల నాన్న వస్త్ర వ్యాపారం చేస్తుండేవాడు. ఆ వ్యాపార గొడవల్లో ఓ రోజు అర్ధరాత్రి పూట ఒక ముఠా వాళ్ల ఇంటిపై దాడి చేసింది. ఏం జరిగిందో అర్థమయ్యేలోపే.. క్షణాల్లో ఆమె ముఖం కాలిపోయింది. ఆ తర్వాత తెల్లవారింది కానీ, మంగళ జీవితంలోకి వెలుగు రాలేదు. అది యాసిడ్ దాడి అని కొన్ని రోజులకు ఆమెకు తెలిసింది. 1965లో జరిగిన ఈ ఘటనలో గాయపడిన మంగళ మనదేశంలో తొలి యాసిడ్ దాడి బాధితురాలిగా మిగిలింది. దవాఖానలో కొంతకాలం చికిత్స పొందిన మంగళ మృత్యుముఖం నుంచి బయటపడింది. మళ్లీ ఇంటి గడప తొక్కింది. కానీ, నిన్నటి నవ్వులు లేవు. ఆనందాలు లేవు. ఉన్నదల్లా దుఃఖమే. అయినా సరే, బతకాలి. బతకడం కోసం గెలవాలి. గెలవడం కోసం బతకాలని తండ్రి ఆమెకు ఆశలు కల్పించాడు. బుగ్గలు, చెవులు, మెడ, ఛాతీపై యాసిడ్ చేసిన గాయాలకు సర్జరీలు చేశారు. 37 శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చింది. దీనికి ఆపరేషన్ థియేటర్‌లో ఘోరమైన హింసను భరించి కొత్త రూపు కోసం ఆరేండ్లు నరకం అనుభవించింది. పూర్వపు అందం రాకపోయినా సాధారణ పనులకు దేహం సహకరిస్తే చాలనుకుంది. మంగళకు చదువంటే ప్రాణం. బడికి వెళ్తే తనను చూసి పిల్లలు దూరంగా జరిగేవాళ్లు. కొంతమంది భయపడేవాళ్లు. ఇంకొంతమంది ముక్కులేదని దెప్పి పొడిచేవాళ్లు. యాసిడ్ గాయల కంటే సానుభూతి లేని సాటి మనుషుల మాటలే ఆమె మనసుని మరింతగా బాధించాయి. కాకుల్లా పొడిచే మనుషుల మధ్య సంతోషంగా ఉండలేక ఆమె ఇంటికే పరిమితమైపోయింది. బయటికి పోతే భయంతో దూరంగా జరిగిపోయే జనం. బడికి వెళ్తే ఎగతాళి చేసే స్నేహితులు. ఉల్లాసవంతమైన ఆటల్లేవు. స్నేహితుల ముచ్చట్లు లేవు. స్నేహంలేదు. సానుభూతి లేదు. ఉన్నదల్లా ఒంటరితనం, దుఃఖం. కురూపం. స్నేహాల్లేని బాల్యం. ఆటల్లేని జీవితం. బడికి దూరంగా, ఇంట్లో ఒంటరిగా ఉండే ఆమె తన శరీరాన్ని తానే అసహ్యించుకుని ఎన్నోసార్లు ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. ఇలాంటి సందర్భాల్లో మంగళకు ఆమె తండ్రి ధైర్యం నూరిపోసేవాడు. తన బిడ్డను ధీరగా తీర్చిదిద్దాడు. తండ్రి ప్రోత్సాహంతో ఉత్సాహం కూడగట్టుకునేది మంగళ. మంగళకు చదువు అంటే ఎంత ఇష్టమో. సంగీతం కూడా అంతే ప్రాణం. తన ముఖాన్ని, మెడ, ఛాతీ భాగాన్ని యాసిడ్ మాడ్చేసింది. కానీ, ఆమె గొంతుని గాయపరచలేకపోయింది. నేర్చుకోవాలనే తృష్ణ ఆమెను సంగీత సాధనకు పురిగొల్పింది. ఇంటిపట్టునే గాత్ర సంగీత సాధన మొదలుపెట్టింది. గ్వాలియర్ ఘరానా హిందుస్థానీ సంగీతం నేర్చుకుంది. మరోవైపు దూరవిద్యా విధానంలో చదువు మొదలుపెట్టింది. బెనారస్ హిందూ యూనివర్సిటీలో అడుగుపెట్టి, బ్యాచ్‌లర్ ఆఫ్ మ్యూజిక్‌లో చేరింది. తర్వాత మాస్టర్ ఆఫ్ మ్యూజిక్ కోర్సు చేసింది. ఈ రెండు కోర్సుల్లోనూ బంగారు పతకాలు సాధించి.. సంగీతంలో రాటుదేలింది. గాయాలు మానుతూ, కొత్త రూపులోకి వస్తున్న తరుణంలోనే ఆమె స్వరం కూడా ఉచ్ఛస్థితికి చేరుకుంది. బెనారస్ విశ్వవిద్యాలయం నుంచి సంగీత కళల్లో పీహెచ్‌డీ పూర్తి చేసి, డాక్టరేట్ డిగ్రీ అందుకుంది. ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తూ, బాధితులకు స్ఫూర్తినిస్తూ మంగళ ఓ రోజు వార్తల్లో నిలిచింది. తొలి యాసిడ్ బాధితురాలిగానే బయటి ప్రపంచానికి తెలిసిన మంగళ బెనారస్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి ఎంపికైంది. వారణాసిలోని ప్రసిద్ధ మహిళా మహావిద్యాలయలో సంగీత కళల విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగ జీవితం మొదలుపెట్టింది. నలుగురిలోకి వెళ్తే ప్రత్యేకంగా చూస్తారని, తనని దూరం పెడతారనే భయం, ఆలోచన లేకుండా పట్టుదలతో కొత్త ప్రయాణం మొదలుపెట్టింది. తరగతి గదిలో రాగ, తాళ గతులతో ఆమె గమనం మూడు దశాబ్దాలు విజయవంతంగా సాగిపోయింది. ఆమె గాన మాధుర్యంతో తాను తీసుకునే తరగతి గదులే కాదు మహిళా మహావిద్యాలయ ప్రాంగణమంతా ఓలలాడేది. అదే విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొంది, పదవీ విరమణ చేసింది. తరగతి గదుల్లోనే కాదు గాయపడ్డ హృదయ రాగాన్ని అనేక వేదికలపై మంగళ వినిపించింది. విద్యార్థులకు సంగీత పాఠాలు చెబుతూనే కచేరీల్లో హిందుస్థానీ రాగాలాపన చేసింది. మొదట్లో తన ముఖంపై ఉండే మచ్చలు, పోరాట జీవితం ఎంతోమందికి ఆసక్తి కలిగించింది. ఆ కారణంగానే కచేరీలకు వచ్చేవారు. తర్వాత ఆ మచ్చలు మరచిపోయి ఆమె గాత్రం నుంచి జాలువారే రాగాలలో లీనమైపోయేవారు. తర్వాత రోజుల్లో ఆ స్వరానికి అభిమానులయ్యారు. ఆమె కచేరీ ఎక్కడ ఉంటే అక్కడికి వచ్చేవారు. వారణాసిలో సంగీతానికి ఎంత ఆదరణ ఉండేదో, సంగీత ప్రియుల్లో మంగళకు అంతటి ఆదరణ ఉంది. తరంగ్ సంస్థ మంగళను 'కాశీ కీ లత' బిరుదుతో గౌరవించింది.

# 'రామాయణ'లో కాజల్ అగర్వాల్ పాత్రపై అందరిలో ఆసక్తి






టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన కాజల్ అగర్వాల్, వివాహం అనంతరం సినిమాల ఎంపికలో మార్పులు చేస్తూ, ఇప్పుడు మరింత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో భాగమవుతున్నారు. ఇటీవల భగవంత్ కేసరి, కన్నప్ప వంటి చిత్రాల్లో నటించిన ఆమె, ఇప్పుడు భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న రామాయణ సినిమాలో భాగమవుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్నారు. పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. గత కొంతకాలంగా ఆమె రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో నటిస్తున్నారని వస్తున్న వార్తలను తాజాగా ఆమె స్వయంగా ధృవీకరించారు. రీసెంట్‌గా సోషల్ మీడియా వేదికగా కాజల్ అగర్వాల్ 'రామాయణం' గ్లింప్స్‌ను షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ప్రతి తరం శ్రీరాముడి పేరుతోనే పెరిగింది. ఇప్పుడు యావత్ ప్రపంచం మర్యాద పురుషోత్తముడైన ఆ రాముడిని దర్శించుకోనుంది. ఇలాంటి గొప్ప సినిమాలో భాగమవడం నాకు గర్వంగా ఉంది" అంటూ ఆమె రాసుకొచ్చారు. ఈ సినిమాలో స్టార్ క్యాస్టింగ్ కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచుతోంది. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. అలాగే సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలో, యష్ రావణాసురుడిగా కనిపించనున్నారు. ఈ భారీ చిత్రాన్ని నిర్మాత నమిత్ మల్హోత్రా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయనుండగా, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఏది ఏమైన, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో కనిపించనున్న వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచింది. ఆమె నటనపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం కాజల్ షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ





'ధురంధర్ 2'ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించా లనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నా రని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతో ంది. ఈ ప్రాజెక్ట్ హైవోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబో తోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నా రని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, సూర్యకు ఉన్ననటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచల నం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

# అభిమానుల్లో భారీ హైప్..!






పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా.. సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'స్పిరిట్' పై దేశవ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్నంటుతు న్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' లాంటి సెన్సేషనల్ సినిమాల తర్వాత సందీప్ రెడ్డి వంగా, ఇప్పుడు ప్రభాస్‌తో మాస్ ఎమోషనల్ పోలీస్ డ్రామా చేయబోతుండటంతో అభిమానుల్లో భారీ హైప్ నెలకొంది. భద్రకాళి పిక్చర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తి కాగా, షూటింగ్ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాను 2026లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ గురువారం రాత్రి 11 గంటలకు 'ది సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిల్మ్ స్పిరిట్' అనే 1 నిమిషం 31 సెకండ్ల గ్లింప్స్‌నువిడు దల చేశారు. ఈ వీడియోను తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ,మల యాళ భాషల్లో రిలీజ్ చేశారు. సౌండ్ థీమ్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసిన సందీప్ వంగా మార్క్ స్టైల్ గ్లింప్స్‌లో బలంగా కనిపించింది. ఐపీఎస్ ఆఫీసర్‌గా ఉన్న ప్రభాస్‌అరెస్ట్ అయ్యే సన్నివేశాలను కేవలం ఆడియో రూపంలో చూపించడం ఆసక్తికరం గా మారింది. ఇందు లో ప్రకాశ్ రాజ్ వాయిస్‌తో.."వీడి గురించి విన్నాను యూనిఫాం ఉన్నా లేకపోయినా బిహేవియర్‌లో తేడా ఉండదు.. చూద్దాం ఈ ఖైదీ యూనిఫాంలో ఎలా ఉంటాడో!" అనేది వంగా రైటింగ్ శైలిని గుర్తు చేసింది. ఇక చివర్లో ప్రభాస్ చెప్పిన.. "మిస్టర్ సూపరింటెండెంట్.. నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది" అనే డైలాగ్ గ్లింప్స్ మొత్తానికే హైలైట్‌గా నిలి చింది. ఆ ఒక్క లైన్‌తోనే ఆయన పాత్ర ఇంటెన్స్‌గా, రఫ్‌గా ఉండబో తుందనేది స్పష్టమవుతోంది.

సినిమా సౌండ్ డిజైన్‌పై మాట్లాడిన సందీప్ వంగా, "సాధారణంగా సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌ను చివర్లో జత చేస్తారు. కానీ 'స్పిరిట్'లో మేము ముందే 70 శాతం సౌండ్‌ట్రాక్‌ను సిద్ధం చేశాం. ఆ సౌండ్ ఆధారంగా షాట్లుప్లాన్ చేస్తున్నాం," అని చెప్పారు. ఇది భారతీయ సినీ చరిత్రలో అరుదైన ప్రయోగమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సినిమాలో ప్రభాస్‌తో పాటు వివేక్ ఒబెరాయ్,త్రిప్తి దిమ్రీ,ప్రకాశ్ రాజ్,కాంచన వంటి ప్రముఖనటులు కీలక పాత్రల్లో కనిపించను న్నారు.

# వరుస ఫ్లాప్స్ తర్వాత రామ్ కొత్త ప్రయోగం



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్‌రామ్ పోతినేని వరుస పరాజయాలతో సతమతమవుతున్నప్పటికీ, మళ్లీ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని గట్టి నిర్ణయంతో ముందుకెళ్తున్నారు. ఇటీవలభారీ అంచనాల మధ్య విడుదలైన 'డబుల్ ఇస్మార్ట్', 'ఆంధ్ర కింగ్' వంటి చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో, తన తదుపరి సినిమాల విషయంలో రామ్ మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటి వరకు చేసిన రొటీన్ మాస్ సినిమాలకు భిన్నంగా, కొత్తదనం ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావాలని రామ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ సెన్సేషనల్ ప్రాజె క్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. విశేషమేమిటంటే, ఈ సినిమాను ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ వద్ద శిష్యరికం చేసిన ఓ అసిస్టెంట్ డైరెక్టర్ తెరకెక్కించబోతున్నాడని సమాచారం. లోకేష్ సినిమాలకు ప్రత్యేకమైన ఇంటెన్సిటీ, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే ఎలా ఉంటాయో తెలిసిందే. అదే స్టైల్‌లో ఈ సినిమా కూడా పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందనుందని టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రం ద్వారా రామ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించేందుకు దర్శకుడు ప్రయత్నిస్తున్నాడని తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు మరో పెద్ద ప్లస్ పాయింట్ మ్యూజిక్. ప్రస్తుతం సౌత్ ఇండియాలో టాప్ మ్యూజిక్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్న అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారని సమాచారం. అనిరుధ్ అందించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సాంగ్స్ సినిమాకు ప్రత్యేక హైప్ తీసుకురావడం ఖాయం. రామ్ ఎనర్జీకి అనిరుధ్ మ్యూజిక్ జతకలిస్తే థియేటర్లలో మంచి స్పందన రావడం ఖాయం అని అభిమానులు భావిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ రామ్ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలవొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. త్వరలోనే ఈ క్రేజీ కాంబినేషన్‌పై అధికా రిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మొత్తానికి, వరుస ఫ్లాప్స్ తర్వాత రామ్ తీసుకుంటున్న ఈ కొత్త నిర్ణయం ఆయన కెరీర్‌కు ఎంతవరకు మలుపుతిప్పుతుందో చూడాలి. కొత్త దర్శకుడి విజన్, అనిరుధ్ సంగీతం కలిసి రామ్‌కు మళ్లీ సక్సెస్ అందిస్తాయా అన్నది ఆసక్తికరంగా మారింది.

# మళ్లీ సినిమాలు చేస్తా: ఇలియానా..

గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది.

ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం.నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com